తిరువేంగళనాధ స్వామి దేవాలయంలో దక్షిణభాగం గోడకు అంటి ఉండే రాతిమీది శాసనం. పూర్ణచంద్రాకృతి అర్ధచంద్రాకృతిగల బొమ్మలు కలవు. ''శుభకృతు సంవత్సర వైశాఖ శు 15లు శ్రీమతు యింజేటి వెంకటరెడ్డికి మట్లవరదరాజు అంగరంగ వైభవాలకు ధారవోశిన చేను.....చింతవనం పడమట ....రేగలును 9311 కూడాను చేను బ. రేగటబీడు.......... అని ఉన్నది.

Inscription No.46

Stone inscription on the southern side of the main entrance.

Under the above note in Telugu the figures are Sankha and Chakra together with the figures of a crescent and the full moon.

The inscription is written in fifteen lines.

In the time of Achyutadevaraya Ramappa son of Bacheraseyya Sthanapati of Giddaluru sima transfers the tax on waste to the devasthanam of Tiruvengalanatha in the name of this late father and mother.

ఈ దేవాలయంలో మహా ద్వారములో తట్టు దక్షిణ భాగంలోవుండేరాతి మీది శాసనం.

శంఖచక్ర మజీ, నామము, అర్ధచంద్ర, పూర్ణచంద్ర బొమ్మలున్నది.

క్రీ.శ.1533 - అచ్యుత రాయలకాలమున స్థానాపతి బాచరసెయ్య కుమారుడు రామప్ప తిరువెంగళనాధునికి తనతల్లి దండ్రులకు పుణ్యంగాను తనకు చెల్లివచ్చే పెంట సుంకం యింజేటి తిరువెంగళనాధునికి అమృతపళ్లకు నైవేద్య పన్నెరాలకు అంగరంగ వైభోగాలకున్నూ సోమగ్రహణ పుణ్యకాలాన యింజేటి పెంట సుంకం ఆదిమార్గమూలం వీసాలు సపి దారవోశి యిచ్చిన ధర్మశాసనము.

Inscription No.47

Inscription on the stone standing erect on the northern side of the temple.

There are figures of Sankha Chakra, Namam, the sound and the crescent.

The inscription is dated 1521 A.D. and breaks after the tree lines. It refers to the donation by Annapureddi's son....the other details are missing.

ఈ దేవాలయంలో మహాద్వారంలో తట్టు దక్షిణ పార్శ్వమందు రాతిమీది శాసనము.

శాలివాహన శకవరుషంబులు 1622 అగునేటి వికారి సంవత్సర శ్రావణ బహుళ 12లు ఇంజేటి తిరువేంగళనాథునికి చిన యుమ్మనూరి మోరతల అన్నపురెడ్డి కుమారుడు అని మాత్రమున్నది.

Sannad No.48

Fol.31(b)-32(a): Another stone inscription on the southern side inside the main entrance dated 1475 Saka era. The same figures of Sanku Chakra etc are drawn here also.

In the time of Sadasiva Raya the Vipravinodass, Kesavaiah etc. donate their annual income to the deity Tiruvengalanatha. The records is transcribed in nineteen lines.

శాలివాహన శక వర్షంబులు 1485 ఆనంద సంవత్సరము చైత్ర బ. 11లు సదాశివ రాయలగారి కాలమున ఇంజేటి వేంకటనాధ స్వామి పాదారవిందములకు విప్రవినోదులు పర్వతయ్య అనంతయ్య గోవిందయ్య కేశవయ్య చెన్నయ్య మొదలగువారు ఇంజేటిలోని నానాగోత్ర నానాసూత్ర నానా నామధేయులయ్ని అశేష విద్వజ్జన మహాజనాలున్నా మాకు యేదొకటికి ఇచ్చే దిగం 112 అక్షరాలా మాడాధరణ యున్నా శ్రీరామ జయంతి పుణ్యకాలమందు ధనుర్మాస వక్కపొద్దు చెరువు చేశేటందుకు దారపోస్తిమి అని ఉన్నది.

Sannad No.49

Fol.32(b): Stone inscription fixed near the Northern entrance of the temple of Tiruvengalanatha.

In the time of Sadasivaraya of Vijayanagar is during 1558 A.D. Mahamandaleswara Kondrajayya grants lands to the 'Mangala vojulu' (barbers and professional Nadaswara vidwans). The inscription is transcribed in twenty lines.

ఇందు ఉత్తరం ద్వారంవద్ద పాతి ఉండే రాతిమీద శంఖ చక్రములు, తిరునామము, అర్ధచంద్రుడు, పూర్ణచంద్రుడు బొమ్మలున్నవి.

శాలివాహన శక వర్షంబులు 1480లో శ్రీ సదాశివరాయల పరిపాలనా కాలంలో మహామండలేశ్వర రామరాజు వేంకటేశుని కుమారుడు కొండ్రా జయ్య దేవమహా రాజులుగారు యిచ్చిన ధర్మశాసనం.

శ్రీ సదాశివ మహారాయలుగారు మాకు నాయంక్రాణి పాలించిన గిద్దలూరి సీమకు చెల్లే గ్రామాల మంగలవోజులకు..........శ్రీ సదాశివరాయలుగారు మన్నించిన క్రమాన....పట్టె కానుక కట్నాలు దొమ్మరిపన్ను, వెజ్జ వెముల సః సర్వమాన్యంగాను మన్నిస్తిమి'' అని ఉన్నది.

M.1570 సుద్దమళ్ళ (Suddamalla)

Sannad No.50

Fol.33(a): Stone inscription at the Vinayaka temple in the village of Suddamalla near north of Mayaluru.

There are figures of 'damaruka' 'Basavanna' crescent and round moon.

In the saka year 1314 when Harihararaya was ruling at Vijayanagar Adrapada Aubalanayaningaru constructed a temple for the deity Janardana at Suddamalla and donated land to the temple. The inscription is transcribed in nine lines.

మాయలూరికి వుత్తరం సమీపంగా వుండే.....సుద్దమళ్ళ గ్రామంలో విఘ్నేశ్వరుని దేవాలయం వద్దనుండే శాసనం.

శ్రీహరి హరరాయలు విజయనగర మందు రాజ్యం చేయుచుండగాను శకవర్షము 1314 అగు రక్తాక్షి నామ సంవత్సర వైశాఖ శు 10లు అంద్రపార ఔబళనాయనింగారు తమ తండ్రి రుద్రయనాయనిం గారికి పుణ్యంగాను సుద్దమళ్ళ జనార్దన దేవర నగరు కట్టించి.......మాన్యం 12 ఆచంద్రార్కస్థాయిగా......అని ఉన్నది. ఇది తొమ్మిది పంక్తులలో రచితమైనది.

M.1571 రూపనగుడి (Rupanagudi)

Sannad No.51

Fol.33(b): Stone inscription at the basis of the dwaja stambha in the temple of Chenna Kesavaswami situated three runs away from Kasuba village and half a river from Mayalur.

In the Sobhakritu year of the Indian Calendar on the twelth day in the Bhadrapada month, king Sadasivaraya's Mahamandaleswara Vallabharaya land yielding one path of paddy. There are lacune in the record and the same is transcribed in five lines.

మాయలూరికి తూర్పున అర పరుగు దూరమున కసుబాకు ఉత్తరం మూడు పరుగుల దూరమున రూపనగుడి చెన్నకేశవ స్వామి దేవాలయం ధ్వజస్తంభం క్రింద వుండిన రాతిమీద.

శోభకృతు సంవత్సరము భాద్రపద శు. 12లు శ్రీమన్ మహామండలేశ్వర వల్లభరాయ దేవమహా రాజులు గారు రూపనగుడి చెన్నకేశవ స్వామికి పుట్టెడు మాన్యం దానంచేసిన ఎవరమున్నది.

ఈ శాసనం ఐదు పంక్తులలో రచితమైనది.

M.1572 నరిశిరెడ్డిపల్లె (Narisireddipalle)

Inscription No.52

Fol.33(b): Stone inscription at the entrance of the temple of Durga in Narisireddipalle village.

It records that the temple of Durga was built by one Gadde Choudakka in the year Subhakritu, on the eleventh day of Ashada month. The other details are missing.

ఈ గ్రామానకు చెల్లే మజరా నరిశిరెడ్డి పల్లెలో దుర్గాదేవాలయం ద్వారానకున్న శాసనం. శుభకృతు సంవత్సరము ఆషాఢ శు.11 గద్దెచౌడక్క కట్టించిన దుర్గి దేవాలయం..........తర్వాత కాగితం కత్తరించినట్లున్నది. వెనుకటి విషయములు తెలియుటలేదు.

InscriptionNo.53

Fol.34(a)-35(b): Copies of the inscription in the village of Pedapasupula.

1. Inscription on the broken stone in the Virabhadra temple.

Hanuma Timmayya Dandanayaka grants lands to Timmayya land yielding thirty puttis of land in the name of the deity Tiruvengalanatha. The inscription is written in twenty eight lines.

కోటలో వీరభద్ర దేవాలయములో పగిలిపోయిన శాసనము యొక్క నకలు.

''కాచిరాజుగారి కొమారుడు హనుమ తిమ్మయ దండనాయకులు కామరసుంగారి కొమారుడు తిమ్మయగారికి పంపా తీరమందు విరూపాక్ష దేవుని సన్నిధిని.....పెద పస్పుల పొలంలో ధారవోసిన యిచ్చినది కుంటలు 100 లెఖ్ఖ ఖండక్షేత్రం. ముప్పై పుట్లు ఖండ యిచ్చిన వివరము కలదు.

Inscription No.54

Fol.34(b)-35(a)&(b)-36(a): Inscription on a stone split into three lying near a well near Gullakunta on the southern side of the village.

This is a Prasanti Kavya describing the geneology of the Vijayanagar king. It records the grant of a village Govindarajapuram to one Timmaya Pnadita son of Iswara pandita south of Pedapasupula village. This is transcribed in three complete pages. The language is Sanskrit and the script in Telugu.

ఇది కృష్ణదేవరాయల వంశావళిని వర్ణించు ప్రశస్తి కావ్యమువంటిది. శాలివాహన శకము 1440లో కృష్ణరాయలు పెద్దపసుపు గ్రామమునకు దక్షిణమున గోవింద రాజపురమను గ్రామమును ఆత్రేయ గోత్రులు ఈశ్వర పండిత పుత్రులు తిమ్మయ పండితులకు దానమిచ్చిన వివరములున్నది.

మొదలు

శ్రీ గణాది పతయేనమః

నమస్తుంగ శిరశ్చుంచ.......దెబా.......రచారవె త్రైలోక్య నగరారంభ మూాలస్తంనాయ సంభవె హరె లీలావరాహస్య దౌంష్ట్రా దండస్య పాతువః హేమద్రి కలశాయ ప్రధాత్రే ఛత్ర శ్రియం దదౌ!!

తుది

ఘంకాటాఖ్య శీమాయ రేనాటాశ్రితం స్థితం
పెదపసుపుల గ్రామదక్షణం దిశమాశ్రితం ఉత్తరాశాం
శ్రితం దేవిగుడి స్థానాంచ పాయతు
సాళువగోవిందరాజ పురం నామమిదం
......ఆత్రేయాన్వయ సంబంధ ఈశ్వర
పండిత సూనవే శ్రీమతు తిమ్మయాక్యా
య పండితాయా యజోక్తవిధి......

Inscription No.55

Fol.36(b): Inscription east of the previous one. In the saka year 1304 to Veeradevaraya Odayar, Rayasam Veerappa granted land as Sarva Manya.

This is a Kannada inscription in Telugu script.

స్వస్తిశ్రీ శక వరుష సావేద దమున్నూరు నాలుకు వెయదుందుభి సంవత్సర మాఘ బ.30 సూర్యగ్రహణ పుణ్యకాలదల్లి శ్రీ విరూపాక్ష దేవర సన్నిధియల్లు శ్రీ వీరదేవ రాయవడయరు బుక్కాఖాధ్యాయ కాస్యపగోత్రన.....అప్పగళవరురాయసం వీరప్ప........సర్వమాన్యవాగి ఆచంద్రార్కస్తాయి ఆగి కాట్టరు సుఖదాభోగి మావదు.'' అని ఉన్నది.

Inscription No.56

Inscription on the wall at the eastern entrance of the fort.

In the year 1732A.D. caused by construction of the eastern gate to the fort at Pedapasupula village. This is in eight lines of Telugu script. There is a Sanskrit sloka before the contents of the record begun.

కోటతూర్పు వాకిలి ముందర గోడకు శాసనం 'స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శక వరుషంబులు 1655 అగునేటి పరీధావి సంవత్సర ఆశ్వీజ శుద్ధ భానువారం హజరతు నవాబు జంవేదుఖాను సాహెబు వారి కుమారుడు మస్సుఖాను సాహెబులవారు పెద పస్పుల గ్రామం కోటకు తూర్పువాకిలి కట్టించిరి గనుక శాశ్వత బ్రహ్మ కల్పాలుగాను ఆచంద్రార్కస్థాయిగాను వేయించిన శిలాశాసనము.

Inscription No.57

Fol.37(a): Inscirption on the south east Pinnacle of the fort dated 1675 Salivahana Era.

Commemorates the construction of pinnacles to the fort by Abdul Ganni Khan at the village of Pedaapasupula.

శాలివాహన శక వరుషంబులు 1625 అగునేటి శ్రీముఖ నామ సంవత్సరము ఆషాఢ శు. 5లు శుక్రవారం హోజరతు అబ్దుల్ ఖాదర్ ఖాను నశాము సాహెబులవారి కొమారుడు హజరతు అబ్దుల్ గనీఖాను సాహెబులవారు.......పసుపుల గ్రామానకు కోటకు నైరుతి మూలను కట్టించిన బురుజు శిలాశాసనం'' అని ఉన్నది.

Inscription No.58

Fol.37(b): Inscription on the stone erected on the platform infront of the fort.

In the Saka year 1591 Darbandagi Hajarat Sarafaraju Khan Saheb issued a piece of land to Gapalaraya, a dommari for his son's sad demise while engaged in entertaining the people of Pedapasupula by climbing baboos etc.

స్వస్తిశ్రీ శాలివాహన శకవర్షంబులు 1561 అగు రౌద్రి సంవత్సరము మార్గశిర బ.10లు దరబందగీ హాజరతు సరఫరాజు ఖాను సాహేబుఃలవారు పెదపసుపుల గ్రామమందు దొమ్మరివారికి ఇచ్చిన భూదాన ధర్మశాసనము.......సాళువ రాయణి కొడుకు గపాళరాయనికి యిచ్చిన మాన్యం వివరం. యీ దినాన నీ కుమారుడు నాగిరెడ్డిగాడు ఈ గ్రామాన గెడయెక్కి ఆడుతూ పడిచచ్చిపోయె గనుక అది నిమిత్తంగాను నీకు బహుమానంగాను పొట్టుపాటి తెరువున బడిగెద్దులకుంటవద్ద కొలపాటి సముతుము చేను మీకు యిచ్చినారము అని ఉన్నది.

M.1573 పెదపసుపుల (Pedapasupula)

InscriptionNo.59

Transcripts of the inscriptions in the village of Pedapasupula.

Inscription on the stone standing erect at the entrance of the village dated A.D.1577. In the time of Sri Rangadevaraya of Penugonda, the secretary of Kadambaraja Vadayalu, Sri Timma Nayanimgaru granted land to Timma Battudu. The inscription is transcribed in forty five lines.

పసుపు గ్రామంలోని శాసనాల నకళ్లు. ఊరి వాకిటలో తట్టు పాతివున్న శాసనములు స్వస్తిశ్రీ విజయాభ్యుద శాలివాహన శకవర్షంబులు 1499లో పెనుగొండలో శ్రీ రంగరాయలు పాలించుచుండ సామంతరాజు శ్రీకదంబ రాయువడయలు అయ్యవారి కార్యకర్తలైన కాలితిమ్మ నాయనిగారా చిన్న పసుపుల చెన్న కేశవుని ముఖ మంటపములో కూర్చొని యిప్ప పెంటకాశ కొండాబత్తుని కొడుకు తిమ్మాబత్తునికిచ్చిని భూదాన ధర్మశాసనము.

చిన పసుపుల గ్రామంలో వీరభద్రుని గుడితూర్పున భావిపాడుపడి పూడి పోగా దానిని పునరుద్ధరించి నీరు సమృద్ధిగా ఉండేటట్లు చేయుటకు సర్వమాన్యంగా భూమిని ఇచ్చిన వివరమున్నది.

Inscription No.60

Fol.39(a): Inscription near the Masjid dated 1721 A.D.

It records the grant of land to one Hussain for the upkeep of

the masjid by the Desai reddi Karnams of Chinapala at the instance of Meharban Saheb. The inscription is transcribed in fifteen lines.

మహాజిదు దగ్గర ద్వారం యెదుటపడి వున్న శాసనం శాలివాహన శకవర్షంబులు 1643 - ప్రభవ సంవత్సరము ఫాల్గుణ బ.10 నయనసూకు పుల్లసాని వహలశేను గారికి చిన పలదేశాయి రెడ్డికరణాలు వ్రాసియిచ్చిన మశీదుమాన్యం దానపత్రం. మా గ్రామాన బోదారసూలు నిమిత్తం మశీదుకట్టించినందుకు సాహేబు మొహర్బాను సాహేబుల వారు శలవు యిచ్చిన ప్రకారము మా రాజీన స్థళనిర్దేశం చేసి యిచ్చిన వివరమని భూమి హద్దులియ్యబడినవి.

Inscription No.61

Fol.39(b): Inscriptions at Medidinne village inscription on the stone standing erect opposite to the temple of Anjaneya dated 1554.

The inscription records the relaxation of the dues from the royal treasury by the Vipravinodis who join together and ask to pay to same to perform Dasanu festival to Chenna Kesavaswami and duty Hanuman. The same is transcribed in twenty two lines.

మవ్రుంజె మేడిదిన్నె గ్రామములో వుండె శిలావాసనముల నకళ్లు. ఆంజనేయ స్వామిదేవాలయములో యెదుట నిల్వపాతియుండే శాసనానికి నకలు.

శాలివాహన శక వరుషంబులు 1488 అగునేటి ఆనంద సంవత్సరము చైత్ర శు.10లు శ్రీ సదాశివరాయల పాలనా కాలమందు ఉదయగిరి రాజ్యానకు చెల్లె ఘండికోట సీమలోని మేడిదిన్నెకు ప్రతినామమైన కృష్ణరాయ సముద్రమనె అగ్రహారమందు శ్రీ చెన్నకేశవ దేవునికిన్ని హనుమంత దేవునికిన్ని దశమి మహోత్సవాలకు, శ్రీ హనుమాన్లకు ఊరేగేటందుకు విప్రవినోది మల్లయుగా కొమాళ్లు పర్వతయ్య, కేశవయ్యగారి కొమారుడు చెన్నయ్య యేకస్థులై యిచ్చిన ధర్మశాసనం. విప్రవినోదులకు యిచ్చే వర్తనలు శ్రీ రామనవమీ పుణ్యకాలమందు విప్రవినోదుల కల్లా పుణ్యంగాను దారవోసినది.

Inscription No.62

Fol.40(a): Inscription south of the above. In the Saka year 1451 (there is the word false in this date) Chepalli Nayaningaru reinnovated the ruined temple of Hanuman at Medidinne and donate land yielding 10 tumus of paddy. The inscription is transcribed in ten lines.

పై శాసనమునకు దక్షణాన ఉండే శాసనము
1451 (దీనికిపైన ఆంగ్లము అబద్ధమను పదమున్నది) శాలివాహన శకవర్షంబులు దుర్మతి నామ సంవత్సరము ఆషాఢ బ.8లు యర్రమనాయని కొడుకు చెపల్లినాయనింగారు తమతల్లి దండ్రులకు సుకృతంగాను మేడిదిన్నె హనుమంతుని తిరుకోవెల ఖిలపడి ఉంటే అందుకు సున్నపు గచ్చుచేశి పునఃప్రతిష్ఠచేసి పందుం చేను దానం చేసినది.

Inscription No.63

Fol.40(a): Stone inscription standing erect at the well on the boundary of the village.

This records the grant of land to Hussain for the construction of a masjid in the village of Chinapasupula by the Desai Reddi Karnams of Medidinne. The inscription is transcribed in eighteen lines.

గ్రామానికి దక్షిణం పావు క్రోసుదూరమున పొలిమేరను భావివద్ద పాతిఉన్న శాసనము యొక్క నకలు. శాలివాహన శకవర్షంబులు 1643 అగునేటి ప్లవనామ సంవత్సరము పాల్గుణ బ.10లు ఫుల్లసానికి వహుశేనుగారికి మేడిదిన్నె దేశాయి రెడ్లు కరణాలు వ్రాయించి యిచ్చిన మశీదు మాన్యం దానపత్రం. చిన పసుపులలో ఖోదార సూలు నిమిత్తము మశీదు కట్టించినందుకు మాన్యం యిమ్మని ఖాన్ సాహేబు మొహర్బాను.......సాహేబులవారు శెలవు యిచ్చిరి గనుక ఆ ప్రకారం మార్గాజిన స్థళనిర్దేశం చేసి యిస్తిమి అని భూమి హదులియ్యబడి యున్నవి.

M.1574 నొసమ (Nosama)

Inscription No.64

Fol.40(b) : Transcripts of the inscriptions in the village of Nosam in the area of Kasuba. Inscription under the tamarind tree in the fort.

In the Salivahana year 1461 in the time of Achyutadevaraya of Vijayanagar the dommari clan donated. 4 madas a year to Chennakesava Swami at Nosam village through their representative Kaki Padmaraju.

కసుబా నొసమలో ఉండె శిలాశాసనం. కోటలో...చింత మ్రానుక్రింద శాసనము. శాలివాహన శక వరుషంబులు 1461 అగునేటి వికారి సంవత్సరము కార్తీక శుద్ధ 12లు అచ్యుత దేవరాయల కాలమందు శ్రీమన్ శరణవ జియ్యంగారి మఠానికి చెల్లే మఠపురగ్రామం అయిన నొసం అనే గ్రామంలో దొమ్మరి వారు ఇరువైనాలుగు కులాలనాటిగాను....... నొసం చెన్నకేశవ పెరుమాళ్లకు యేడు 1కి దొమ్మరి పన్ను అంతా నాలుగమాడలు కాకి పద్మరాజ ధారపోశిన వివరము కలది. ఇది 23 పంక్తులలో వ్రాయబడినది.

Inscription No.65

Fol.41(a) : Inscription on the stone standing erect on the north western side of the diety Sri Chennakesava's santeem Sanctatorium.

In the Salivahana year 1432 in the time of Krishnadevaraya of Vijayanagar one varada setti garu donated land which he acquired when he constructed the tank at Nosam to Dharmayyangar. The inscription is transcribed in twenty three lines.

శాలివాహన శక వరుషంబులు 1432 శ్రీ కృష్ణదేవరాయల పాలనాకాలమ ందు ....ధర్మయ్యంగారికి యిచ్చిన భూదాన ధర్మశాసన పత్రిక.

ఘంటికోట శీమలో నొసం అనేటి గ్రామమందు పట్నస్వామికాలవరం చిట్టమ శెట్టికుమారుడు వరిది శెట్టిగారు చెరువు కట్టించగాను వారికి యిచ్చినకట్టు మాన్యం. ఒక, చింతమాను ఇంటిపోటు మొదలగు వానిని ధర్మయ్యంగారికి ధారపోశిన వివరము కలదు.

Inscription No.66

Fol.42(a): Inscription on a flat stone east the above inscription.

పైదానికి తూర్పు దిశను పర్పుబండ మీదనున్న శాసనము.

In the year 1554 A.D. Mallayya and Vallabhaiah donate their dues to the deity Chennakesava perumal of Nosam in the Ghandikotaseema.

శాలివాహన శక వరుషంబులు 1476 అగు ఆనంద నామసంవత్సరము నిజ ఆషాఢ 12లు సదాశివ రాయల విజయనగరమున పాలించు చుండగా ఘండికోట సీమలో నొసంలో వెలసియున్న శ్రీ చెన్నకేశవ పెరుమాళ్లకు ప్రధమ శాఖులైనమల్లయ్య వల్లభయ్య అను విప్రవినోదులు ప్రతి సంవత్సరము తమకు చెల్లే త్యాగవర్తనలను అర్పించిన వివరము కలదు. ఇది ఇరువది రెండు పంక్తులలో రచితమై యున్నది.

M.1575 అక్కంపల్లి (Akkampalle)

Inscription No.67

Inscription on the stone standing erect on the bank of the tank west of Akkampalle village.

This is in Sanskrit language, Telugu script and is incomplete. The available portion refers to a guru responsible to the establishment of Vijayanagar.

నొసంకు ఉత్తరం షరపరుగు దూరాన మజరా అక్కంపల్లెకు పశ్చిమం చెర్వుకట్టవద్ద నిల్వ పాతిఉన్న రాతిమీది శాసనం.

శాసనం సంస్కృత భాషలో నున్నది. పండ్రెండు పంక్తులు మాత్రమే రచితమై అసంపూర్ణముగా నున్నది.

మొదట - శుభమస్తు శ్రీ శంకర గురవేనమః శ్రీ మత్పరమహంస పరివ్రాజి కాచార్య పదవాక్య ప్రమాణ పారవార పారీణయః మనియమానస ప్రాణాయాను.......

శ్రీ విద్యానగర మహారాజు......కర్ణాటక సింహాసన ప్రతిష్ఠాపనా నార్య గురుభూమండలాచార్య తుంగ భద్రాతీర వాస ఋష్య శృంగగిరి.

యింతే శాసనం ఉన్నది. అని వ్రాయబడియున్నది.

M.1576 అల్వకొండ (Alvakonda)

Inscription No.68

Fol.43(a): Inscription in Alwakonda erected opposite to the Veerabhadra temple. In the Saka year 1454 the residents of Sayanapura otherwise known as Alikonda, donated a garden to the temples of Lakshmi Narayana and Nageswara Swami. The same is transcribed in fourteen lines.

మవుజె ఆల్వకొండలోని శాసనాలు. వీరభద్ర స్వామి దేవాలయం యెదుట పాతిఉన్న శాసనం.

శాలివాహన శకవర్షములు 1454 అగునేటి నందన నామసంవత్సర పుష్య శు.10 గురువారం శ్రీమతు సాయణ పురమునకు ప్రతినామమైన ఆలికొండ గ్రామమందలి లక్ష్మీనారాయణ దేవుడు నాగేశ్వర దేవరకు, అక్కడి నానాగోత్ర, నానాసూత్ర, నానాశాఖ, నానా నామధేయులైన అశేష విద్వజ్జనాలున్నూ యిచ్చిన భూదాన శిలాశాసనం. ఈ రెండు దేవలాలకున్నూ అమృత పళ్లకు ఆకు మళ్ల దోవకు ఉత్తరం ముత్యాలవాగు తూర్పు కొలబడి తోటను సహిరణ్యోదక ధారాపూర్వంగాను ధారబోశియి స్తిమి అని ఉన్నది. ఇది పదునాలుగు పంక్తులలో రచితమై యున్నది.

Inscription No.69

Fol.43(b): Inscirption west of the previus one.

In the Saka year 1466 at the time of Sadasivaraya of Vijayanagar Timmayadeva grants the srotriam of Alwakonda to the learned men of the village.

The inscription is transcribed in eighteen lines.

శాలివాహన శకవర్షంబులు 1466లో సదాశివరాయులు విజయనగరమును పాలించుచుండ మహామండలేశ్వర తిమ్మయ్య దేవమహారాజుగారు.......ష ట్కర్మ నిరతులైన ఆల్వకొండ యందలి విద్యజ్జనములకు యిచ్చిన

శ్రోత్రియ ధర్మశాసనము ఆల్వకొండ అగ్రహారాన నగరికి పెట్టి శ్రోత్రియం కట్నకానికెలు వెట్టిపెములలు సర్వమాన్యంగాను ధారవోశిన వివరమున్నది. ఈ శాసనము పద్దెనిమిది పంక్తులలో రచితమైయున్నది.

M.1577 ముక్కామల (Mukkamala)

Inscription No.70

Fol.44(a): Inscription standing erect north of the well near the entrance of the village Mukkamala.

This is a Sanskrit verse and transcribed in Telugu characters. It commemorates the construction of a public well in the Saka year 1284 in the name of the royal guru Dakshinamurti Sambhu. This is transcribed in thirty nine lines.

ఇది సంస్కృత భాషలో నుండి తెలుగు లిపిలో రచితమైన శాసనము. 1284 శక సంవత్సరమున నిజకుల గురువగు దక్షిణామూర్తి శంభుని పాదపూజా సందర్భమున అక్కడి రాజు త్రవ్వించి భావిని గూర్చి తెలియజేయునది. ఇది ముప్పతి పంక్తులలో $2^1/_4$ పుటలలో రచితమైనది.

Fol.45(b): Blank

Fol.46(a): Contains the only note -

"Stone inscriptions in some of the inscription of Chennur village.

Fol.46(b): Blank

Inscription No.71

Fol.47(a)&(b)-48(a)&(b)-49(a): Inscription on the stone opposite to the temple of Dhanukantamma south west of the village Darahu.

Peda Timmarasayya, the sole mirasidar of Cuddapah region donates the village Yepakuntapalle to the deity Isha Kameswara Bhairava deva for daily worship and the performance of festivities.

On the other side of the stone provisions are allotted for the

daily Naivedya and to the choultry near the temple provisions and vegetables curds etc are allotted to feed the poor.

Lands are specified for the above purposes and also to the deity Vinayaka.

The inscription in legible Telugu prose through there are lacunae here and there.

పరగణె చెన్నూరు సదరహో గ్రామానికి ఆగ్నేయం వైపున ధనుకంతమ్మ అనే దేవత గుడివద్ద ఉన్నరాతి మీది శాసనం.

ఇష్ట కామేశ్వర భైరవేశ్వర దేవునికి శ్రీమతు భారద్వాజ గోత్రం ఆశ్వలాయన సూత్రం........పెదతిమ్మరుసయ్యంగారు యిచ్చిన ధర్మశాసనం.

శ్రీ వీరనృశింహరాయలు తమకు మురికి వాటిలో యేకభోగంగా ధారపోసి యిచ్చిన భూమిలోని యేపకుంటపల్లె అనేగ్రామాన్ని శిద్ధవటం యిష్టకామేశ్వర భైరవేశ్వర దేవునికి ఆరగింపు అవుసరానకు ధారవోసి యిచ్చిన వివరము కలదు.

దేవుని గుడి దగ్గరి సత్రమునకు పదిమ్ముంతలు బియ్యమును మూడు సోలలు పెసలు సోలెడు నెయ్యి సోలెడు నెయ్యిని, రెండు కూరలున్ను తవ్వెడు..........బానల మజ్జిగాను తాంబూలాదులతో సహా నిత్యసత్రం కట్టడ నడచె నియమము కూడ యేర్పాటు చేసి అందుకుగాని భూములను వివరముగా చూపించుయున్నారు. ఈ శాసనమా రాతికి రెండు వైపుల రచితమై యున్నది. ఈ సంపుటములోనిది నాలుగున్నర పుటలలో రచితమై యున్నది.

Fol.49(a): "Inscription on a stone near Budla Madugu two runs away from Darahu village."

After this note no details of the inscription are given.

"మామిళ్లపల్లె చెన్నూరు దరహూ గ్రామానికి దక్షిణాన రెండు పరుగుల దూరమున బుడ్లమడుగు చాకి రేవుగుట్ట దరిన రాతిమీది శాసనం.

"రామసాగరం యేటి పసిడికాలువ అగ్రహారం పాటి కాలువ మొగాన."

ఉన్న సూచనల తర్వాత శాసన వివరములేవి లేవు.

Inscription No.73

Fol.49(a): Stone inscriptions at the temple of Janardanaswami at the village Daraha.

Telugu inscription on the standing stone near the entrance inside dated 1556 A.D.

In the time of Sadasivaraya of Vijayanagar, the secretary of Mahamandaleswara Nagarajaiah, Sri Yellama Nayaningaru donates land for the benefit of Ramrajaiah, Tirumalarajaiah and Nagarajaiah, to the deity Janardana.

There are the figures of Sankhu Chakra and Namam at the beginning of the inscription.

చింతకొమ్మ దిన్నె ప. చన్నూరు.........దరహా......మజ్కూరులో జనార్దన స్వామి దేవాలయములోని శిలాశాసనములు.

దేవాలయ ముఖద్వారములో తట్టునకుడి బాజున అరుగు చేరవున రొమ్ముల పాడవు రాయి మీద వున్న తెనుగు శాసనం.

శకవర్షము 1428లో సదాశివరాయలు విజయనగరమును పాలించు చుండగా మహామండలేశ్వర మద్రాజు నాగరాజు అయ్యదేవ మహారాజుల అయ్యవారి కార్యకర్తలైన యల్లమనాయనింగారు చింతకొమ్మ దిన్నె జనార్దన పెరుమాళ్లకు రామరాజు, తిరుమల రాజు నాగరాజయ్య గారికి పుణ్యంగాను పగటి ఆరగింపుకు. దీపారాధనకుగాను భూదానము చేసిన వివరము కలది. ఇది ఇరువది యేడు పంక్తులలో నున్నది.

M.1578 చింతకొమ్మదిన్నె (Chintakomma Dinne).

Inscription No.74

Fol.50(a): This is the second inscription in the temple of Sri Janardana swamy at Chintakkomma Dinne near the dwajastamba. In the Saka year 1453 during the reign of Achyutadevaraya one Tirumalayyangar donates ninety coins a year to the deity Tiruvengalappa of Utukuru

The inscription is transcribed in forty five lines.

There are the figures of Sankha, Chakra and the Tirunamam before the commencement of the inscription.

శాలివాహన శకవర్షంబులు 1453లో శ్రీ అచ్యుతదేవరాయలు విజయనగర మందు పాలించు చుండగా ఊటుకూరి తిరువెంగళప్పనికి శ్రీ వీరమరాజయ్యం
గారి కుమారుడు తిరుమల్లయ్యంగారు తమకు గుత్తకు చెల్లే ఊటుకూరు రాణెంలోని కొమ్మదిన్నె గ్రామకట్నం 90 రూకలు, పెరుమాళ్లకు దధ్యోజనం ఆరగించేటట్టుగాను ధారపోసిన వివరముకలది.

Inscription No.75

Fol.51(a): Inscription on the stone standing erect at the gate of Gangamma temple near the bank of the tank dated 1747 A.D.

It refers to to the grant of land to the Reddi Karnams, Kapus and Kammas who worked at the repairs of the tank bund by Hazarat Darbandagi Diwan.

గ్రామానకు దక్షిణము చెరువు కట్టవద్ద గంగమ్మ దేవాలయమునకు యెదుట నిల్వపాతి యున్నరాయి పై శాసనము.

శాలివాహన శక సంవత్సరములు 1669లో హజరతు దర్బందగీ దివాణాలగారు చింతకొమ్మ దిన్నెరెడ్డి కరణాలకు, యీస్తళమందున్న కాపులు కమ్మవార్కి వ్రాయించియిచ్చిన చెరువు దరమందపు మాన్యం.......వూరి చెరువు కట్ట శిథిలమై పోతుండగా దానికి వడ్డివాండ్లచే పనిచేయించి నందులకు మాన్యం సరిహద్దులు యియ్యబడి యున్నవి. ఈ శాసనము...... పందొమ్మిది పంక్తులలో రచితమైయున్నది.

M.1579 గువ్వల చెరువుకంపల్లె (Guvvala Cheruvu Kampalle)

Inscription No.76

Fol.52(a): Inscription at the border of two villages of Guvvala Cheruvu and Kampalle at the Surya Kumara pass.

In the year 1445A.D. during the reign of Virapratapadevaraya of

Vijayanagar Mahamandaleswara Tirumalaiah, donate the toll receipts of the Surya Kumara pass to deity Chennakesava at Utukur.

Further he stipulates that who ever controls the pass must ear mark are munta of rice and a little cash to Surya.

చెన్నూరు తాలూకు గువ్వలచెరువు కాంపల్లె రెండు గ్రామముల సరిహద్దు పొలిమేర సూర్యకొమారుని కనుమమీద ఉన్న శిలాశాసనము యొక్క నకలు.

శాలివాహన శకవర్షంబులు 1367అగు క్రోధన సంవత్సర మాఘ బ,30నాడు బుక్కరాయల కుమారుడు ప్రతాపరాయలు విజయనగరమందు పృథ్వీరాజ్యం చేయుచుండగాను మహామండలేశ్వర తిరుమలయ్యగారు తమ తలిదండ్రు లకు పుణ్యంగాను.........తమకు నాయంక్కరానకు చెల్లే పూటుకూరికి దక్షిణ భాగమందున్న సూర్యకుమారుని కనుమ అనుపు అక్కడి చెన్నకేశవ దేవుని అంగరంగ భోగాలకున్ను ధారపోశిన వివరము కలది. ఆ అనుపునందు దినును పన్ను ధాన్యాదులు మొదలైన వస్తువులు అన్నిన్ని ఆ దేవునికి చెందగలవి అని ఆ కనుమ అరసినవారు సూర్యదేవునికి దినానికి దుగ్గానిన్ని, ముంతెడు బియ్యము ఉపహారము పెట్టవలయునని నిర్ణయింప బడియున్నది.

Inscription No.77

Fol.52(b)-53(a): Inscription south of the previous one and a broken stone.

To the deity Prasanna Tiruvengalanatha near Suryakumaruni Kanuma Mahamandaleswara Rama yadeva grants the village of Kadapanapalle The inscription is transcribed in twenty line. Some words are missing here and there.

పై శాసనమునకు దక్షిణం వైపున సగింపగిలి తునిగియున్న తునక్కపైగల శాసనము.

కృష్ణదేవ రాయలకాలమున మహామండలేశ్వర రామయ దేవమహారాజులగారు సూర్యకుమారుని కనుమకు చేరియున్న ప్రసన్న తిరువేంగళ దివ్యపాదారవిం దములకుకడపనపల్లె అను గ్రామమును ధారవోసిన వివరము కలది. ఇది ఇరువది పంక్తులలో రచితమై యున్నది. మధ్యమధ్య గ్రంధపాతములున్నవి.

M.1580 రుద్రాయపల్లె (Rudrayapalle)

Inscription No.78

Fol.53(b): Inscription on a stone in the fields of Rudrayapalle, Chennur Taluk.

In the time of Krishnadevaraya of Vijayanagar Mahamandaleswara, Timmayyadeva grants the village of Kadapanapalle to the deity Sri Prasanna Tiruvengalanatha at the Surya Kumara pass. The inscription is written in thirty three lines.

చెన్నూరు తాలూకు రుద్రాయపల్లె గ్రామాన దక్షిణ భాగమందున పొలంలో శాసనం నకలు.

శాలివాహన శకవరుషంబులు 1446లో శ్రీ కృష్ణరాయల పాలనాకాలమందు మహామండలేశ్వర తిమ్మయ దేవమహారాజులుగారు సూర్య కుమారుని కనుమ మీదవేంచేసి యున్న తిరువేంగళనాధుని దివ్యచరణారవిందములకు మొక్కి ఆరవీటి బుక్కరాజు రామయదేవ మహారాజుల కుమారుడు తిమ్మయదేవ మహారాజులు తమనాయంకరానకు చెల్లే వూటుకూరు సీమలోని కడపనపల్లె అనుగ్రామమును ధారవోసిన వివరమున్నది

Inscription No.79

Fol.54(a): Copy of the inscription on the two copper plates with the watchers of the village Kampalle, Peda Kadirappa, China Kadirappa, Yerra Kondamarayadeva dated 1557 A.D.

In the time of Sadasivaraya of Vijayanagar Mahamandaleswara Guthiraju Timmaraju with the consent of the Reddi Karnams of grants lands to Lakki Narayana for watching fourteen villages in the suburbs of Utukur. The same is signed by various people of the area.

It is transcribed in two and three fourths pages in the present volume.

కాంపల్లెలో కావలివాళ్లు యాకర్లు పెదకదిరప్ప చినకదిరప్ప యెఱ్ఱకొండమనా యుడు వీరివద్ద నున్నతామ్ర శాసనం రెండు రేకులమీద వ్రాయబడి యున్నది. శాలివాహన శకవత్సరము 1479లో సదాశివరాయల పాలనా కాలమున మహామండలేశ్వర గుత్తిరాజు తిమ్మరాజుగారున్నూ ఊటకూరి పద్నాలుగు గ్రామముల అగ్రహారీకులు రెడ్లు కరణాలు.......కదిరప్ప నాయనికొమారుడు లక్కినాయనికి.......కనుమ కాపాడే నిమిత్తం, గ్రామా దులు కాపాడే నిమిత్తం వేర్వేరుగా భూములు నిర్ణయించేసి మడకకు, మడికి 1రూ వంతున ఇచ్చేటందుకు యేర్పాటు చేయబడిన వివరములు కలది. ఇది ఈ సంపుటములో ఏబది రెండు పంక్తులలో రచితమైయున్నది.

M.1581 చెన్నూరు (Chennuru)

Inscription No.80

Fol.55(b): Stone inscription inscribed in the wall of the temple of Venkatachelapati at Majkur.

In the Saka year 1535, the secretary of the Mahamandaleswara Tiruvengalanatha.

The inscription is incomplete.

గంగనపల్లె పరగణె చన్నూరు సదరహూ ము. మజ్కూరిలో వేంకటాచలపతి దేవాలయం గోడకు ఉన్న శిలాశాసనము నకలు.

శాలి శాహన శకవర్షంబులు 1535 అగునేటి పరాభవ సం. ఆషాఢ బ.1లు శ్రీ మన్మహామండలేశ్వర మట్ల తిరువెంగళ నాథరాజు మహారాజులుగారి కార్యకర్త అని అసమగ్రముగా నున్నది.

Inscription No.81

Fol.56(a): Inscription on the Dhwajastambha of the same temple.

In the year Vikruti Yerramareddi Appayya lifted Garuda Kambha to the deity Venkateswara at Ganganapalle.

ధ్వజస్తంభం కట్ట పైరాయి మీద శాసనము. వికృతి సం. మాఘ శుద్ధ 8లు గంగలనపల్లె వెంక్కటేశ్వరునికి యఱ్ఱమరెడ్డి అప్పయ్య యెత్తించిన గరుడ కంభము.

Inscription No.82

Fol.56(a): Inscription in the prakara of the temple of Veerabhadra, south of Majkur dated 1546A.D.

During the reign of Sadasivaraya of Vijayanagar Nandyala Timmaraja grants land to the barber of Pendlimarri village. The inscription is transcribed in twelve lines.

పెండ్లి మర్రిపరగయె చెన్నూరు సదరహ మజ్కూరు దక్షిణం వీరభద్రుని ప్రాకారంలో శాసనం.

శాలివాహన శక వరుషంబులు 1469లో సదాశివ దేవరాయల ఆనతిని అళియ రామరాజయ్యదేవ మహారాజయ్య వారిముందరను నంద్యాల తిమ్మరాజయ్య వారువేయించిన శిలా శాసనము. పెండ్లి మర్రి మంగళవాడు అచ్చె సన్నుసద్దాయం కానికే కావలి గ్రామం వెచ్చం దొమ్మరి పన్ను సహాగాను సర్వమాన్యం చేస్తిమి .అని ఉన్నది.

Inscription No.83

Fol.56(b): In the same temple inscription on the stone on which one man two women, one tiger and two hounds are inscribed.

It is stated underneath these figures that Viriah, the son of Karnata Kannama Reddi killed a tiger.

''మరిన్ని మనిషి ప్రతిమె పురుషుడు 1 స్త్రీలు పులి 1 జాగిలముల్తు యివి వున్నరాయి పై శాసనము.

కర్ణాటకన్నమరెడ్డి కొడుకు వీరయ పులిపొడిచి వీరుడై నిలిచెను.

M.1582 ఒణుతులకోన (Vonutulakona)

Inscription No.84

Fol.56(b): Inscription inscribed on the stone at the temple of Obula devara of Vontulakona in Polatulakonda dated 1372A.D.

During the reign of Bukkaraya at Vijayanagar, Mahamandaleswara Mangayadeva donates the village of Vonutula to deity Obula Devara

for the benefit of his father and mother. The latter portion is said to have ruined. The present portion is transcribed in fifteen lines.

చినదాసరి పల్లె పరగణయె చెన్నూరు దరహా మజ్కూరు దక్షణం అర పరుగు దూరంలో పాలతుల కొండలో వోనూతుల కోన వోబులదేవరగుడి యొద్ద శాసనము.

శకవర్షము 1292 - సాధారణ సం. కార్తీక శు.1 గురువారాన స్వస్తిశ్రీ మహామండలేశ్వర మంగ దేవమహారాజుగారు బుక్కరాయల పరిపాలనాకాలంలో తమతండ్రి సంక్కిదేవ రాజుకు తమ తల్లిమల్ల దేవమ్మగారికి పుణ్యంగాను పోనూతల అహోబల దేవరకు అంగరంగ భోగానకుగాను ఆదేవర పేరను కట్టించిన పల్లెకు చతుస్సీమ ధారవోశియిస్తిమి అని ఉన్నది.

Inscription No.85

Fol.57(b): Inscription north of the previous one dated 1534A.D.

In the time of Achyuta Devaraya of Vijayanagar, his secretary, Bacharasu donates the taxes collected of the area to the deity Ahobala of Vogunutulapalle.

పై శాసనమున కుత్తరమున నున్నది
శాలివాహన శక వర్షంబులు 1456లో అచ్యుతదేవరాయల పరిపాలనా కాలంలో ఆరాయల కార్యకర్తలైన బాచరుసుగారు, ఘంటికోట శీమనేలుతూ వోగునూతుల ఔబళేశ్వరులకు చెల్లే ఆవోగునూతుల పల్లెకు నడచె దుర్గదణయ నివర్తన........స్తావరాగమ కట్నాలు సుంక మొదలైనవి........ తాళ్లపాక తిరుమలయ్యగారు ఆనతియ్యగాను రాయలు అప్పణపద్ధతి విఠ్ఠలేశ్వరుని సన్నిధిని సర్వమాన్యంగాను ధారపోశి యిస్తిమి'' అని ఉన్నది. ఇది పదనేడు పంక్తులలో రచితమైనది.

Inscription No.86

Fol.68(a): A broken stone inscription south of the above.

In the time of Veerapratapa devaraya, Mahamandaleswara Vallabhadeva erected the twelve Alwars in the temple of Ahobala devara

of Vogunutala and grants lands for the worship of the same in the rear of Pendhimarri bukkapuram. The mantapa for these Alwars and the temple of Lakshmi was constrcted Settippa Nayudu by the order of Vallabhayya Deva.

వీరప్రతాప దేవరాయల కాలమున మహామండలేశ్వర వల్లభయ్య దేవమహారాజులు గారు తమ తలిదండ్రులకు పుణ్యంగాను వోనూతను వోబలదేవర తిరుపతిని పన్నిద్దరు ఆళ్వార్లను క్రొత్తగా ప్రతిష్టచేసి వారికి పూజోపచారాలకు గాను పెండ్లిమర్రి బుక్కాపురము చెరువులోని భూములను దానము చేసిన వివరము కలది.

వల్లభయ్య దేవమహారాజుల ఆజ్ఞను సెట్టిప్పనాయుడు పన్నిద్దరాళ్వారుల నగరు, లక్ష్మీ దేవినగరును కట్టించిన వివరమును నున్నది.

అక్కడక్కడ శాసనమున గ్రంధపాతములున్నది. ఇది 39 పంక్తులలో రచితమై యున్నది.

Inscription No.86

Fol.59(a): Stone inscription under the same tree (prosopis spicigera) outside the parakara of the temple dated 1532A.D. The traders of the place donated to the deity anamola Sangameswara and Virabhadreswara, a percentage in the goods passing through the, hills near Pulivendala etc. The inscription is transcribed in twenty eight lines.

శాలివాహన శకవర్షంబులు 1453లో శివభక్తులైన ఆఱుదేశాల శెట్లు ఆనమొల సంగమేశ్వర దేవునికిన్ని, వీరభద్ర దేవునికిని పులివెందల కనుమ, చింతకనుమ, గండికనుమ పెండ్లిమఱ్ఱి ఆది మార్గాన నడచే దూది, కట్టెలు రసవర్గాలు పోకలుమిర్యాలు........బియ్యము జొన్నలు, రాగులు మొదలైనవాటికి గోనె ఒక్కింటికి 92 సంగమేష్వరుని నైవేద్యానకు వీరభద్రుని నైవేద్యానకు ధారవోసిన వివరము కలదు.

Inscription No.87

Fol.60(a): Inscription at the eastern entrance of the temple dated 1543.

In the time of Sadasivaraya of Vijayanagar.

Mahamandaleswara Guruvaiah Deva donates the villages of Animela, Palemkkota, Vempalli and Nandimangalam to the deities Sangameswara and Aubaleswara at Animela.

The inscription is transcribed in forty lines.

వాలివాహన శకవర్షంబులు 1465లో సదాశివ రాయల పరిపాలనా కాలమందు గురువర దేవమహామండలేశ్వరులు శ్రీరంగరాజు రామరాజుంగారి మూలాన శ్రీ సదాశివ దేవరాయలచేత అనిమెల, పాళెంకోట, వెంపల్లె నందిమంగలాలు అను గ్రామములు అనిమల సంగమేశ్వర దేవునికి ధారవోసిన వివరము కలది.

ఇది నలుబది పంక్తులలో రచితమైనది. దీనివెనుక సంస్కృతములో స్వదత్తాం పరదత్తాం ఆదిశ్లోకములున్నవి.

Inscription No.88

Fol.61(a)&(b): In the Saka year 1515 during the reign of Viravenkatapati Raya at Penugonda, Mahamandale swara Gangadhara Raju, son of Guravaraju Basavara ju donated land to Sangameswara at Animela. The details of the land are described. The inscription is transcribed in thirty lines.

శాలివాహన శకవరుషంబులు 1515 అగునేటి నందన అధిక ఆషాఢ శుద్ధ 15లు వేంకటపతి రాయలు పెనుగొండ యందు పాలించుచుండగా మహామండలేశ్వర గురవరాజు బసవరాజుగారి పుత్రులైన గంగధరమహారాజు గారు ఆనిమెల సంగమేశ్వర స్వామికి భూమిదానము చేసిన వివరము కలది. దేవునికి అంగరంగ వైభవాలకు నిత్యనైవేద్యానికి ఈ భూములు సమర్పించబడినవి. ఈ శాసనము ముప్పది పంక్తులలో రచితమై యున్నది.

Inscription No.84

Fol.62(a): The inscription on the other side of the stone.

It begins in the middle and describes the extent and boundaries of some of some lands. The donar's and the donee's names are not to be found. It is transcribed in twenty five lines.

ఈ రాతికి రెండో ప్రక్కనున్నది. ఇది మధ్యలోమొదలిడు చున్నది. దానము చేసిన వారికిగాని, తీసికొన్న వారిది, పేర్లు కానవచ్చుటలేదు. మొదలు - పాళెంగ్రామానను వరిమడి మల్లా జానమ్మగుడి స్థళం రామిరెడ్డిగారి తిమ్మిరెడ్డి దసమంద మాన్యానకు వుత్తరం కరణం జియ్యనగారి మాన్యానకు దక్షిణం రెడ్డి కరణాల మాన్యాలకు నడుమ వరిమడిగట్టు..................
తుది - అనిమెల పాళెంగ్రామాలు రెంటాను చేనుమడి గట్టి 50 వరహాలకున్ను మీకు యిస్తిమి గనుక మీపుత్ర పౌత్రపారం పర్యంగాను ఆచంద్రార్క్రస్థాయిగాను సంగమేశ్వర దేవుని సన్నిధిని విణెకిన్నెర వినుపించి యీ చేనుమడి అనుభవించుక వారు. యిందుకు యవ్వరు తప్పినాను సంగమేశ్వర దేవునికి తప్పినవారు. యిటని యిచ్చిన, ధర్మశాసనం.

M.1583 మొయిళ్ళకాల్వ (Moyilla Kalva)

Inscription No.90

Fol.63(a): Inscription on the stone east of the Dhwajastambha at the temple of Tiruvengalanatha in the village Moyilla Kalva, Chennur Taluk.

In the Saka year 1458 during the reign of Atchyuta Devaraya of Vijayanagar.........Rayasam Vengalappa of Udayagiri donates lands to Tiruvengalanatha for the benefit of his guru Tallapaka Tirumalayya. The inscription is transcribed in thirty four lines.

మొయిల్లకాల్వ గ్రామాన తిరువేంగళ నాథస్వామి ఆలయం ధ్వజస్తంభానకు తూర్పున పాతిఉండే ఱాతిమీది శాసనం.

శాలివాహన శకవరుషంబులు 1458లో శ్రీ అచ్యుత దేవరాయల పాలనాకాలమందు ఉదయగిరి వీరణాడయల తిమ్మరాజుగారి కొమారుడు రాయసం వెంగళప్పగారు తమముదలలోనున్న మొయిళ్లకాలవ గ్రామమందు తిరువేంగళనాథుని దేవళం కట్టించి అమృతపళ్లకున్ను అఖండ తిరువళి కున్నదశమి మహోత్సవాలకున్ను భూమి వివరాలతో గూడిన శాసనము. ఇది ముప్పది నాలుగు పంక్తులలో రచితమై యున్నది.

Inscription No.91

Fol.64(a): Inscription on the other side of the same stone.

In the year Sobhakritu of the Indian Almanae Rayasama Tiruvengalappa installed the idol of Lakshmi Devi in the temple of tiruvengalanatha and donate lands for the daily worship and Naivedya. This is transcribed in thirty lines.

ఈరాతికి వెనక పార్శ్వం వ్రాసిఉండేది. శోభకృతు సంవత్సర రాయసం తిమ్మరాజా కుమారుడు వేంగళప్పగారు లక్ష్మీదేవమ్మను ప్రతిష్ఠచేయించి ఆరగింపులకున్ను అఖండ తిరువళికెకున్ను పుట్టెడు చేను ధారవోసి యిచ్చిన వివరముకలది. లక్ష్మీదేవమ్మకు పూలతోట పట్టుకూడ సమర్పించి వల్లున్నది. ఇది ముప్పలి పంక్తులలో విరచితము.

M.1584 కొప్పర్తి (Kopparti)

Inscription No.92

Fol.65(a): Inscription on the sluice of tank of Kopparti village dated 1666A.D.

It commemorates the construction of the slince by one Gammanna Ayyavaru for the tank of Kopparti otherwise known as Singgari yajwa Krishnaraya Agraharam. The inscription is transcribed in thirteen lines.

శాలివాహన శక వరుషంబులు 1588లో గమ్మన్న అయ్యవార్లు కొప్పర్తికి ప్రతినామమైన శింగ్గరియజ్వ అగ్రహారము చెరుకు ఉత్తరపువైపు తూమును శ్రీ అలమేలుమంగా సమేత శ్రీ వేంకటేశార్పణముగా కట్టించిన వివరమున్నది. ఇది పదుమూడు పంక్తులలో రచితమై యున్నది.

M.1585 జాదులమ్మ దేవాలయం (Judulamma temple)

Inscription No.93

Fol.65(a)-(b): Stone inscription burried on the back side Judulamma temple at Majkur.

మజ్కూరు పూర్వభాగమందు జాదులమ్మ దేవాలయము వెన్కవైపున పూడ్చి ఉన్నరాతి మీది శాసనం.

The inscription is in Sanskrit language written in Telugu characters.

In the Saka year 1293 Bukkaraya of Vijayanagar caused the construction of a tank for the use of brahmins. The inscription is transcribed in thirty five lines.

మజ్జారు పూర్వభాగమందు జుడులమ్మ దేవాలయం వెన్కవైపున పూడ్చివున్న రాతిమీద శాసనము.

ఇది సంస్కృతి భాషలోనున్న శాసనము. బుక్కరాయల కాలమున శాలివాహన శకము 1293 సంవత్సరమున బ్రాహ్మణుల కొరకు మంచి నీళ్లతటాకము నిర్మించిన వివరము కలది. ఇది ముప్పది యైదుపంక్తులలో రచితమై యున్నది.

Inscription No.94

Fol.66(a): Inscription on a stone near the temple of Chennakesava.

Near Pushpagiri north of the river Pinakini at the temple of Chennakesava swami at Tadumilla dinne. Pushpala Papanna erected a pillar.

The inscription breaks in the middle

It is transcribed in nine lines and is dated 1529A.D.

ఘంటికోట సీమలోని పుష్పగిరి ప్రాంతం పినాకినికి ఉత్తరం నాచిరాజు సోముని అగ్రహారము తుడుమిళ్ల దిన్న చెన్నకేశవ స్వామికి పుష్పాలపాపన్న నిల్పిన దివ్యగంభమును గూర్చిన శాసనము. ఇది చెన్నకేశవస్వామి దేవాలయ పరిసరముననున్న రాయిమీదనున్నది. మధ్యలోనే ఆగిపోయినది. యివతల శుద్ధబండ వ్రాతవేదన్న సూచన ఉన్నది.

ఫోలియో 66బి సగమునకు పైగా ఖాళీగానే ఉన్నది.

Fol.67(a): It is merely stated that 65 inscriptions of the villages like Pushpagiri etc in Chennur Taluk.

చెన్నూరి తాలూకు పుష్పగిరి వగైరాకొన్ని గ్రామములలో వుండె శిలా శాసనాల నకళ్లు ఇరువది నాల్గు అన్న సూచనమాత్రమున్నది.

Fol.67(b)-68(a)&(b): Blank

M.1586 పుష్పగిరి (Pushpagiri)

Inscription No.95

Fol.69(a): Inscription at the southern gopura of the temple of Vaidyanatha in Pushpagiri dated 1540 A.D.

In the time of Atchyuta Devaraya of Vijayanagar, the State Commander (Dalavaji) Timmara Pushpagiri to the learned men of the place. The inscription is transcribed in thirty lines.

''పుష్పగిరిలో వుండే వైద్యనాథ స్వామిదేవాలయ దక్షిణ ద్వారంవద్ద ఉండే శాసనం'' అన్న సూచనక్రింద ''గొడుగు పోలడు'' అని ఒక బొమ్మ దానికిరుప్రక్కల అర్ధచంద్రాకృతి పూర్ణచంద్రాకృతియు నున్నవి.

శాలివాహన శకవర్షము 1492లో అచ్యుత రాయల దళవాయి తిమ్మరసయ్య పుష్పగిరి అగ్రహార స్థితాశేష విద్వన్మహా జనాలకు అచ్యుత దేవరాయలకు తన తలిదండ్రులు సోమరసయ్య కాశమ్మలకు పుణ్యంగాను పుష్పగిరి అగ్రహారం అందులగ్రామ గ్రాసం గోటూరు మొదలుగాను ఘంటికోట మార్గానకు అచ్చివచ్చే రొఖం.........సర్వమాన్యంగాను ధారపోశిన వివరమున్నది.

Inscription No.96

Fol.70(a): Inscription west of the above dated 1541A.D.

There are some figures on top of the page, a crescent, the lamp and a jar.

Timmarayappa the Dalavayi of Atchuta Devaraya grants to Peda Obulayya and Chinna Obulaiah to enjoy 1/3s of the produce in the villages of Eturu, Midaturu, Sarnpalle, Gangavaram and Kotavallur and in turn should spend 60 varahas to Lord Vaidayanatha.

The inscription is transcribed in twenty five lines.

పై శాసనానికి పడమరపాతి ఉన్నది అన్న సూచన క్రింద అర్ధచంద్ర, పూర్ణచంద్ర, దీపము, జాడీ బొమ్మలు గీయబడి యున్నది. శకవర్షము 1463లో అచ్యుత దేవరాయుల దళవాయి తిమ్మరసయ్య పుష్పగిరి వైద్యనాథ చెన్నకేశవ దేవర స్థానీకులు అఘోర శివాచార్యులు పెదఓబళయ్య పిన్న

ఓబులయ్యగార్లకు - వైద్యనాధ దేవరకు చెల్లె ఏటూరు, మిడతూరు, నరునపల్లె, గంగవరం, కోటవల్లూరు, పినమాచుపల్లె, పాపరెడ్డి పాళెంలలోని తృతీయాంశం అనుభవించి 60 వరహాలు పెట్టి దేవతాసేవ అంగరంగ వైభవాలు నడుప వలసినట్లు వ్రాసినది.

Inscription No.97

Fol.71: A note in Telugu says that this inscription contains mixed language. Below this note we find five figures. Then there is a straight line. Below the line we find another set of figures. The inscription runs in twelve lines. Then there is another note in Telugu. It says that the following inscription is on the back side of the above. It runs in six lines. The stone inscription is in Tamil script and some Telugu words are written in Tamil script. Tamil and Telugu are mixed.

యీ శాసనం వద్దవుండే శాసనం అరవం గ్రంధాక్షరం మిశ్రమంగా వుండబడ్డది అనే సూచనక్రింద కొన్ని బొమ్మలు కలవు. 'నంది' అని కలవదు. అర్థచంద్రాకృతిలో నొకబొమ్మ, ఒక ఆయుధమును పోలిన బొమ్మ, మూడంకెవలె నొకబొమ్మ, పూర్ణద్రాకృతిలో నొకబొమ్మ, రోలును బోలిన బొమ్మ కలవు. తర్వాత ఒకగీత ఉన్నది. ఆ గీతక్రింద మరల కొన్ని బొమ్మలున్నవి. ఒక వెలుగుచున్న జ్యోతి, తిరగవేసిన బరమా ఆకారములోనున్న బొమ్మ, ఒక స్టాండ్ మీద నిలిపిపెట్టిన పూర్ణకలశమువలె నున్నబొమ్మ కలవు.

ఈ బొమ్మక్రింద పన్నెండు పంక్తులలో అరవశాసనం కలదు. ఈరాతికి వెనక పార్శ్వమున నుండునది అను సూచనక్రింద ఆరు పంక్తులలో తమిళ శాసనం వ్రాయబడినది. లిపి అరవం. భాష మిశ్రమము.
లిపి చక్కగా నున్నది.

Fol.72-73: Inscription on the stone pillar amidst the deities chintakuteswara, Umamaheswara and Kamaleswara. On the south-east of the pillar inscription in Hale Kannada script. Dated 1176S.S. Account of Ganga Senapathi and his little.

Beginning

స్వస్తిశ్రీ శకాబ్దె 1176 ఆనంద సంవత్సర మాఘశుద్ధ 5 గురు. ప్రస్తోర్జన్నోంటాతి పానే నగరినా ధన్య తస్యాలుగ్గిష్మా పాలన్య సుతోల్లస ద్గుణామతా శ్రీ హచలాంబా భవత్ తరినా మాంబతి హోబళేశ్వర మభూద్దాకెరసాద్రి శకె భానందేశిత పంచమీ గురుడినె మాఘె శివాస్యాలయం.

End

యోగండ పెండేరక నామధేయః
కాయస్త వంశోద్భవ కర్ణధారః
శ్రీగంగ సేనాపతి తస్యకాంతా
కాంతిర్హిమాంశో రివ కాబలాయ
వుమామహేశ్వర శివాలయ మభూ
దుక్తద పంచమ్యా గురు వాసరె||

X X X X

Nagari and Tamil script on the other three sides of the manuscript.

Fol.74: Another inscription on the stone to the west of the Temple Bhimeswara Deva. The figures of Surya and Chandra are given. Date not mentioned. The inscription is in Kannada. Records a gift for Angabhogarangabhogams to Vaidyanatha Deva by Narayana Lakshmi Dandanaya of Pratapa Chakravarti.

Beginning

''నమస్తుంగ''....
స్వస్తి సమస్త ప్రశస్త సహితము శ్రీమన్ మహాప్రధానం సమస్త శేనాపతి అనేక దేశాధిపతి సకల లక్ష్మీపతి మహాటతర నియోగాధిపతి గిరిదుర్గ మల్లప్ప పశ్చిమరాయ భోజదేవజ సాపట్ట శ్రీ మత్ప్రతాప చక్రవర్తి శింగిణదేవ దక్షిణ భంజదండ నాయక నారాయణ లక్ష్మీదేవ దండనాయకరు.

End

దేవగె కొట్టు అవారి సత్రవ నడుసు వంతనాగి లక్ష్మీనిలయ వెమ్వతన్న సెనరినల్లు పురవం మాడిశితన్న ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధి గిశంత్రి సంధ్యమోళ తప్పరను ప్రశ్రీమదక్ర శివశైవ మహాచార్యరగె కొట్టు

సమాదిప్ప శ్రీ లక్ష్మీదేవ దండనాయ కరిగె॥
"స్వదత్తం"………

Fol.74(b): Another inscription near a tank in the Village dated 1447S.S. The date mentioned is doubtful according to a note in the manuscript. Some figures in the beginning resembling a crescent, a circle, a heart and a man with a tail. Some letters in the middle faded out. Records the grant of two thousand ruppes (Veyimadas) to the deities Chennakeswara and Vaidyanatha for flower garden and to twenty four castes by the group consisting of seven people. The money was collected from Kapus of Pushpagiri Ahagara.

Beginning

స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకవరుషంబులు 1447 అగునేటి ప్రమాది సంవత్సర కార్తీక శుద్ధ 15 సోమగ్రహణ పుణ్యకాలమందు…….

End

యీ ధర్మానకు యేవీధివారు తప్పి ఘడవేశి మోకు వేశి డోలువేశి తమ పన్ను అడిగిరా తమ యిరువైనాలుగు కులాల వారికిన్ని వెలి గంగకర్త గోబ్రాహ్మణవధ చేశిన పాపాన బోవువారు వారణాశిలోను తమ తల్లిదండ్రులను వధించిన పాపాన బోవువారు యీ ధర్మాన్ని తప్పక నడుపువారు యిటని యీ ధర్మశాసనం. "స్వదత్తా."

X X X X

Fol.75: This inscription is found to the east of the above inscription. Just above the inscription, two figures one resembling a crescent and another resembling a fullmoon are found. The date of the inscription is 1461S.S. At the beginning of the inscription it is written in bold letters as A.D.1539. This referred to those times when Achyyta Devaraya was ruling Vijayanagar sitting on diamond throne Inscription records the grant to the deities Vaidynayanatha and

Chennakesava for Nitya Deparadhanam by seven Vipravinodas of Pushpagiri and Gotur. The names of Vipravinodas are given tracing their relationship. These Vipravinodas get grain or money annually from the citizens of Pushpagiri. This gift was donated to the deities.

Beginning

స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహనక శకవర్షంబులు 1461 అగునేటి వికారి సంవత్సరం వైశాఖ శుద్ధ 3 సోమవారం శ్రీమద్రాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీవీరప్రతాప అచ్యుతదేవ మహారాయలు విద్యానగరమందు వజ్ర సింహాసనారూఢుండై పృథ్వీరాజ్యం చేయుచుండగాను విప్రవినోదులు కాశ్యపగోత్రం అధర్వణశాఖ.......

End

.....విప్రవినోదులు పుష్పగిరి మహాజనాలకు యిచ్చిన ధర్మశాసనం మేము పుష్పగిరి అక్షతృతియ్య పుణ్యకాలమందు పుష్పగిరికి చెల్లె గోటూరు సహా మీరుమాకు యిచ్చే విప్రవినోదులకు వరుషాది వర్తనమీ విప్రవినోద కులంవారి కందరికిన్ని పుణ్యముగాను వైధ్యనాథ దేవునికిన్ని చన్నకేశవ దేవునికిన్ని నిత్యదీపారాధనకు త్రివాచకంగాను మీకు దారబోశి యిస్తిమి యీ ధర్మానకు మా విప్రవినోదులు యెవరు తప్పినాను గంగకర్త గోబ్రాహ్మణుల వధించిన పాపన బోవువారు తమ తల్లిదండ్రిని గంగలో వధించిన పాపన బోవువారు యిటని యిచ్చిన ధర్మశాసనం యీ ధర్మానకు సాక్షితమకులు దేవత యక్షిణీదేవి హరిహరాదులు || "స్వదత్తా"

X X X X

Fol.75(b) : This inscription is in Tamil script and in nine lines. There is a note in Telugu. Some of the letters are missing and the blanks can be seen in the inscription.

"గ్రామానికి పడమర సమీపమందు నాగేశ్వర దేవాలయానికి పశ్చిమ చేనులో ఉండేది" అనే సూచనక్రింద తొమ్మిది పంక్తులలో ఒక తమిళ శాసనము కలదు.

Fol.76 : This inscription is in Tamil script. It runs in nine lines. Some blanks can be seen. There is a note in Telugu above the inscription.

''ఈ రాతికి వెనకప్రక్క'' అనే సూచనక్రింద తొమ్మిది పంక్తులలో తమిళశాసనం కలదు. మరల నింకొక సూచనకలదు. ''ఇందుకు పడమర నాగేశ్వర దేవాలయముకు దక్షిణంగా పాతి వుండేరాయి మీద వుండే ది. ....'' అనే వాక్యంక్రింద ఒక అర్ధచంద్రాకృతిలో నున్నబొమ్మ, పూర్వ చంద్రాకృతిలోనున్న బొమ్మకలవు. ''లింగ, నంది'' అనే మాటలు కలవు.

Fol.76(b): This is an incomplete inscription. It is much damaged and some of the letters are faded away. A note in English at the beginning of the inscription says that this is too much dilapidated to be made out and S.S.1171 is not Pingala. The inscription records the grant of some villages (Kundapuram and Lellaprastapuram in Pakanadu). In the year 1171S.S. the queen Mururaya Malla granted the villages to the deity Pushpagiri Nageswara Mahadevara for worship (Angarangabhogam). The script has written that the letters are not clearly visible. Signature is not found in the end of the inscription.

Beginning

......మూరురాయ (అక్షరములు కనబడలేదు) శ్రీ మల్లక్షితీశ..........
యర్వాణ తస్యర్థాంగ లక్ష్మి కావల వీరియిద్ద.........
శక వరుషంబులు 1171 నేటి పింగళ సంవత్సర 15 గురువారం నాడు.

End

పుష్పగిరి నాగేశ్వర మహాదేవర అంగరంగ భోగానకు మురికి నాటిలోనిను కుందాపురం లీలాప్రస్తదపురం మరునదీ దక్షిణాన.....
''యిక్కడయేమి అక్షరాలు కనుబడలేద'' అని ఉన్నది
....''స్వదత్తం''

X X X X

Fol.77-80(b): All the inscriptions are in Tamil and Grandha script. For every inscription a Telugu note in the beginning says about the place where the inscription is found.

అరవం గ్రంథం అక్షరాలలో ఉన్నశాసనాలు. ప్రతి శాసనం మొదట తెలుగులో సూచనకలదు. శాసనాలు దొరుకేచోటును ఆ సూచనలు సూచించు చున్నవి.

On Folio 77 Tamil inscription is found in three lines. A note in Telugu says that the inscriptions are found on the stones round the Garbagrham of Naganatha Temple and the script is 'Aravagrandha Kshara misritam". The above inscription is found on the north side in the garbagruham according to the note in Telugu.

Another Tamil-Grandha inscription in five lines found on a stone to the west and the stone is annexed to the above according to the Telugu note.

Fol.81-82: Blank

Fol.83:- This inscription is on a stone pillar near the gate of the sanctuary of the village goddess of the Temple Santana Malleswara Deva to the west of the above temple. It is dated 1220 S.S. Vedamallijiuualu, the sons of Parabairajiyya sold their livelihood to Jamana. The Telugu in the inscription is difficult to understand. It is an incomplete inscription.

Beginning

Fol.18(b): Inscription on a stone to the north of the village Gangula Narayanapalle belonging to Ponnapalle. Date Roudri Samvatsara Vaisakha Suddha 15th. This speaks about the Inam of Land granted to Karnata Citta Reddi by Kattia Cennamayya. The images of sun and moon can be observed at the outlet.

పై శాసనానికి ఉత్తరం చౌడేశ్వరీ దేవాలయానికి పడమట పొన్నపల్లె గ్రామం మజరా గంగులనారాయణ పల్లెకు ఉత్తరాన ఉన్న శాసనం. రౌద్రి సం. వైశాఖ శు.15న కత్తియ చెన్నమయంగారు కర్ణాట చిట్టారెడ్డికి ఒక కుంట చేను దశవంధము (మాన్యం)గా ఇచ్చినట్లు ఈ శాసనము తెల్పుచున్నది. శాసనాదిలో చంద్ర సూర్యుల చిహ్నములు గలవు.

M.1903 తలమంచిపట్నము (Talamancipatnam)

Fol.19(a): Inscription on a stone near a Dhvajastambha in

Talamancipatnamu. Dated in A.D.1562. Quoul granted to the Karanams of the villages Talamanchipatnam, Madhanapuram, Uppalapadu, Gollapalle, Voddirala, Danavada, Kambala Dinne, Dugganapalle, Ped Komerala, Cina Komerala, Bondupalle, Ganganapalle, Torravemula, Mailaram, Veparala etc. The quoul is granted by Rodleti Ranganatha trustee of Pemmasani Timmanayana. The quoul is granted for 8 years.

తలమంచిపట్నం ఊరిముందర రావిమానికి పశ్చిమం ధ్వజస్తంభం వద్దపడివుండే శాసనం శా.శ.1484 దుందుభి సంవత్సరం ఆశ్వీజ శు.12న పెమ్మసాని తిమ్మానాయనింగారి కార్యకర్తలయిన దొడ్లేటి రంగనాథంగారు తలమంచి పట్నం, మాధవాపురం, ఉప్పులపాడు, గొల్లపల్లె, ఒడ్డిరాల, దానవాడ, కంబాలదిన్నె, దుగ్గనపల్లె పెదకొమెరల చినకొమెరల బొందుపల్లె గంగనపల్లె తొర్లవేముల మైలారం, వేపరాల మొదలైన గ్రామంలోని కరణాలకు బీడుచేను 8 సంవత్సరాలు సాగుచేసికొనుటకు కవులకిచ్చినట్లు ఈ శాసనం తెలుపుచున్నది.

M.1904 చలమర్తి - గండపట్నము (Calamarti - Gandapatnamu)

Fol.19(b): Copy of the inscription on the ridge of a corn field to the south of the temple of Yellamma in the village Talamancipatnamu. Dated in A.D.1526. This tells about the office of the superintendent of the villages Calamarti, Gandapatnamu etc., bestowed on Annajayya, the Durgadhipati of Gandikota. Bhimarasayya is the man who appointed Annajayya. Other details are not known because the other half of the inscription is damaged. The images of sun, moon and lingam are found at the beginning of this sasanam. Krishnadeva Raya as ruling prince is mentioned.

పై గ్రామానికి పడమట యెల్లమ్మదేవాలయానికి దక్షిణం సజ్జచేనుమీద పాతి ఉండు శాసనము. శా.శ.1447 వ్యయ సం. శ్రావణ బ.5 కృష్ణదేవరాయలు విజయనగరం పాలించుచుండగా భీమరసయ్య గండికోట దుర్గాధిపతియైన అణ్ణాజి అయ్యకు చలమర్తి, గండపట్లం మున్నగు గ్రామాల పారుపత్యం ఇచ్చినట్లు కానవచ్చు చున్నది. శాసనము చివరి భాగము శిథిలమగుటవలన వివరములు తెలియరావు. శాసనమునకు పైభాగమున సూర్యచంద్రులు లింగము చిహ్నములు గలవు.

M.1905 మాధవాపురము (Madhavapuramu)

Fol.20(a): a damaged inscription near the temple of Hanumanta Raya in Gandikota, records the gift of lands to the deity Hanumanta Raya in the village Madhavapuram in the year A.D.1645. The ruling prince is Sadasiva Raya The diagrams of sun, moon, sankham and cakram are found at the beginning. The inscription also tells about some purchase of land from Ganga Raju. Details are not known as the inscription is much ruined.

కోటలో హనుమంతరాయుని దేవాలయంవద్ద పాతివుండు శిథిలమైన శాసనం. శా.శ.1467 విశ్వావసు సం. భాద్రపద శు.14న సదాశివ దేవరాయలు విద్యానగరం పాలిస్తూవుండగా జగతాపి కంచిరాజ సోమదేవ చోడ మహారాజుగారు మాధవా పురంలోని హనుమంత రాయనికి (దేవునికి) చేను మడి దానము చేసిన విషయమిందు గలదు. శాసనములోని అక్షరములు ఖిలమై పోవుటచే మిక్కిలి వివరములిందు కానరావు. శాసనాదిలో సూర్యచంద్ర శంఖచక్ర చిహ్నములు గలవు.

Fol.20(b): Blank

M.1906 అయ్యవారి కంబాలదిన్నె (Ayyavari Kambala Dinne)

Fol.21(a)-(b): Inscription near a tamarind tree in the village Ayyavari Kambala Dinne, dated A.D.1535, records the donation of the village Ayyavari Kambala Dinne to the deity

of the village for the purpose of eternal lamp Angaranga Bhogams and prasadam by Viratayaningaru brother of Viralayaningaru and the son of Lakshminija Kumara in the time of Achyutadeva Rayalu of Vijayanagaram. The images of sun, moon and lingam are transcribed at the beginning.

అయ్యవారి కంబాలదిన్నె గ్రామంలో మంత్రాలమ్మ తోటలోని చింతమాని వద్దవుండే శాసనం. శా.శ.1457 మన్మథ సం. పుష్య శు.15న విద్యానగరమును అచ్యుత దేవమహారాయలు పాలించుకాలములో పెనుగొండ లక్ష్మినిజ కుమారుడు వీరపాణింగారి తమ్ముడునగు వీరలాయనింగారు అయ్యవారి కంబాలదిన్నె గ్రామమును అక్కడ వెలసియున్న దేవునికి మాన్యంగా యిచ్చిన విషయమిందు గలదు. శాసనమునకు పైన సూర్య చంద్ర లింగ చిహ్నములు గలవు.

Fol.21(b): An incomplete inscription at the out skirts of the village. Details not known.

పై గ్రామం పొలిమేరలో ఉన్న అసంపూర్ణ శాసనము. ఇందలి వివరములు అస్పష్టములు.

Fol.22(a): An injured inscription near a big well in the same village. Almost all the letters are ruined.

పై గ్రామానికి పశ్చిమంలో పెదబావి వద్ద శిథిలమైన శాసనం. అందలి అక్షరములు చెదిగి పోవుటచే విషయము తెలియరాదు.

M.1907 చినవెణుతుర్ల (Cinavenuturla)

Fol.22(a): Inscription on the Garuda Stambhamu in front of the temple Kesavasvamy in the village Bestavemula. Dated Roudri nama samvatsara Asadha Bahula 30th. This records the erection of a pillar by Tippoju son of Mangala Timmoju of the village Cinavenuturla.

బెస్తవేముల గ్రామంలోని కేశవస్వామి దేవాలయం ముందర గరుడస్తంభ

మీద వ్రాసివుండే శాసనం. రౌద్రి సం. ఆషాఢ బ.30 న చినవెణుతుర్ల మంగల తిమ్మోజు కొడుకు తిప్పోజు స్తంభము పాతిన విషయమిందు గలదు.

M.1908 కల్లుట్ల (Kallutla)

Fol.22(a)-(b): Copy of the inscription on a stone at the limits of the village Jangalapalle and Kallutla. Details are not known as the inscription is too much injured.

పై శాసనానికి తూర్పు జంగాలపల్లెకు ఈశాన్యం కల్లుట్ల సరిహద్దులో శిథిలమై పడియున్న శాసనము. వివరములు స్పష్టముగా తెలియరావు.

Fol.22(b): A incomplete inscription to the east of Kummarikunta in which the name of the village Bestavemula alias Prasanna Raghavapuramu is mentioned. The images of sun and moon are found at the beginning.

రేగులకుంటకు పడమర బెస్తవేముల జంగాలపల్లెలకు పొలిమేరన కుమ్మరకుంటకు తూర్పులోనున్న శాసనం. ఇందు బెస్తవేముల గ్రామానికి ప్రసన్న రాఘవపురం అన్న మారుపేరున్నట్లు మాత్రం తెలియ వచ్చుచున్నది.

Fol.22(b): Same inscription is found on a stone to the south of the village. Repitions of the same inscription are found in three or four places.

పై గ్రామానికి దక్షిణం సమీపాన ఉన్న శాసనం. బెస్తవేముల గ్రామానికి ప్రసన్న రాఘవాపురం అన్న మారుపేరున్నట్లు తెలియుచున్నది. ఈ విషయమే పొలిమేరలలో మూడు నాలుగుచోట్ల తెలియ వచ్చుచున్నది.

M.1909 భూతమాపురము (Bhutamapuramu)

Fol.23(a): Inscription on a stone to the east of a port house in the village Bhutamapuramu dated in A.D.1539. Grant in the village Bhutamapuramu by Vallabhayya son of Kuntu Vallabhayya a Vipravinodi to the deity Cennakesava

Svamy in the time of Achyuta Deva Maha Raya. The details of the grant are not known as the last portion of the inscription is much damaged.

భూతమాపురి గ్రామం చావడికి తూర్పున పాతిఉండే శిలాశాసనం. శా.శ.1461 వికారి సం. వైశాఖ శు.15న అచ్యుతదేవ రాయలు వియనగరం పాలించుచుండగా ఘండికోట సీమలోని పినాకినీ నదికి ఉత్తరం రేనాటిసీమలోని భూతమాపురిలో వేంచేసిన చెన్నరాయస్వామికి కుంటు వల్లభయ్య కుమారుడు వల్లభయ్య మొదలగు విప్రవినోదులు దానముచేసిన విషయము తెల్పబడియున్నది. శాసనములోని అక్షరాలు నెరగిపోవుటచే దానవివిరము లిందు కానరావు.

Fol.23(b): Blank

M.1910 మాధవాపురము (Madhavapuramu)

Fol.24(a): Stone inscription (incomplete) near the wall in the temple of Hanumanta Raya of Madhavapuramu. Gift of some pieces of dry land in the presence Jiyyangar to Venkatayya by Haridasuraju in the year Rakshasa. The images of Surya, Candra, Sankha, Cakra, Nama and man with an umbrella and Kamandalamu.

మాధవాపురం గ్రామంలోని హనుమంతరాయని దేవాలయం గోడదగ్గర పడియున్న శిథిలశాసనము. ఈశ్వర సం. కట్ల హరిదాసురాజు జియ్యంగారు సన్నిధిలో వెంకటయ్యగారికి చేనుదానము చేసిన విషయమిందు గలదు. శాసనాది యందు శంఖచక్ర సూర్య చంద్రనామ విహ్నములు వామన ప్రతియు గలవు.

M.1911 గొల్లల ఉప్పలపాడు (Gollala Uppalapaduu)

Fol.24(b): Inscription on a broken stone in the out skirts of the villages Kallutla Gollala Uppalapadu. Gift of some land Pulivendala Narayanayya by Aliya Ramappayya Deva Maharaja. A big size Vamana pratima is found to the right of the inscription.

గొల్లల ఉప్పలపాడు కల్లుట్ల గ్రామాల పొలిమేరలో పగిలి పోయిన శాసనం. గొల్లల ఉప్పలపాడు గ్రామంలో అళియరామప్పయ్య దేవమహారాజు గారు పులివెందల నారాయణయ్యకు పొలము దానము చేసిన విషయ మిందుగలదు. కాలము తెలియరాదు. శాసన పై భాగమున శంఖ చక్రములు గలవు. శాసనము కుడివైపున వామన ప్రతిమ గలదు.

Fol.24(b): The images of Sankhamu, Cakramu and a man with an umbrella usually called Godugupola are inscribed on a red stone near the above inscription. It is written elsewhere that this is the man who used to hold the umbrella to Krishnadeva Raya. So says Brown.

పై శాసనపురాతి అంచునగల ఒక పెద్ద ఎఱ్ఱ రాయిమీద గొడుగుపోలడు శంఖచక్ర సూర్య చంద్రులు ఉన్నట్లు తెల్పబడినది. ఈ గొడుగుపోలడు కృష్ణదేవరాయలకు గొడుగు పట్టెడు వాడని బ్రౌను ఒకచోట వ్రాసియు న్నాడు.

M.1912 తిరుమలాచార్య పురము (Tirumalacaryapuramu)

Fol.25(a): Another inscription in the out skirts to the east of the above which merely mentions the name of Tirumalacaryapuramu alias Kallutla along with some drawings of Surya, Candra, Sankha, Cakra and Vamana pratima. Date not known.

పై శాసనమునకు తూర్పు పొలిమేరలోని శాసనము. ఇందు కల్లుట్ల గ్రామానికి తిరుమలాచార్యపుర అగ్రహారమని వేరు పేరునట్లు తెలియజేయబడినది. శాసనపై భాగమున సూర్యచంద్ర శంఖ చక్రములు కుడివైపున వామన ప్రతిమ గుర్తింప బడియున్నవి.

M.1913 కల్లుట్ల (Kallutla)

Fol.25(a)-(b): Inscription on a vertical stone in the field of Karamala near the tank bund in the village Kallutla. Dated

in 1536 A.D. Gift of some land to Mangala Cinaviroju for playing Nagasvaramu (a kind of clarionet) in the festival of the deity Lakshmi Narasimha Murty. The grant was made by Kondaya Deva Maharajulayya. The diagrams of sun and moon are found at the beginning.

కల్లుట్ల గ్రామానికి ఈశాన్యం చెరువుకట్టను కరమలవాని మాన్యం మడిలో నిలవరాతిమీది శాసనం. శా.శ. 1458 దుర్ముఖి సం. కార్తిక శు.15 కొండలు దేవమహారాజుగారు కల్లుట్లలోని లక్ష్మీనరసింహస్వామికి నాగస్వరం సేవ చేయుటకుగాను మంగల చినవిరోజుకు ఇచ్చిన భూదాన వివరం ఇందుగలదు. శాసనాదిలో చంద్రసూర్య చిహ్నములుగలవు.

Fol.25(b): Another inscription on the other side of the above stone, dated A.D. 1565, records the grant of land to Mangala Tinmoju for the service of the deities Ganadhipati and Hanumanta Raya. The grant is made by Jagatapi Kanci Raja Deva Coda Maha Raja.

పై శిలాశాసనానికి రెండోవైపు శాసనం శా.శ. 1487 క్రోధన సం. మార్గశిర బ.6న జగతాపికంచి రాజమయ్యదేవ చోడమహారాజు పై గ్రామమందలి హనుమంతునికి గణాధిపతికి సేవలుచేయు నిమిత్తం మంగల తిమ్మోజుకు నల్లచెర్వుకింద మడి దానము చేసిన విషయమిందుగలదు.

M.1914 చినవెణుతుర్ల (Cinavenuturla)

Fol.26(a)-(b): Inscription on a vertical stone outside the gate of the temple Cennokesava in the Peta of Cinavenuturla. Dated in A.D. 1690. Renovation and Restoration of Parasurama and Cennakesava Temple successively by Karanams Surappa son of Tammaraju and Yella Reddi son of Kota Timma Reddi in the time of Sri Rama Raju Ramappayya of vijayanagaramu. Gifts of land to the brahman Ramanna son Ghattakesavayya

to the two sculptors of the vigrahas. The images of son and moon are found at the begining.

చినవెణుతుర్ల గ్రామంలోని చెన్నకేశవస్వామి ఆలయద్వారం వెలుపట నిలువరాతికున్న శాసనం. శా.శ. 1612 ప్రమోదూత సం. మాఘ శుద్ధ 15 సోమవారం. శ్రీరామరాజరామప్పయ్య విజయనగరం. పాలించు కాలంలో చినవెణుతుర్ల గ్రామస్థులు కాపు కరణాలు కరణం తమ్మరాజు కుమారుడు నూరప్ప కోట తిమ్మారెడ్డి కుమారుడు ఎల్లారెడ్డి మొదలగువారు పరశురామ ప్రతిష్ఠయు చెన్నకేశవస్వామి జీర్ణాలయ ప్రతిష్ఠ చేయించినట్లును ఘట్ట కేశవయ్య కుమారుడైన రామన్నకు విగ్రహములు చెక్కిన లింగాబత్తుని కుమారుడు తిప్పలయ్యకు బుచ్చెన్న కుమారుడు అయ్యన్నకు చేసిన భూదాన వివరములిందుగలవు. శాసనాదిలో చంద్రసూర్య చిహ్నములు గలవు.

M.1915 మారకపురి (Marakapuri)

Fol.26(b): Inscription on a vertical stone near the temple of Anjaneya to the cast of the above temple. Dated in A.D. 1560. Gift of a part of income to the deity Cennakesava Swamy to be used for the preparation of Prasadam (curd. bath) by Nandyala Timma Rajayya in the time Sadasiva Deva Raya. The figures of sun, moon, sankha cakra and Narmam can be observed at the commencement of the inscription.

పై దేవాలయానికి తూర్పున ఆంజనేయస్వామి దేవాలయంవద్దవున్న నిలువరాతి శాసనం. శా.శ. 1483 రౌద్రి సం. ఆషాఢ శు.న సదాశివదేవరాయలు విజయనగరం పాలించుచుండగా నంద్యాల తిమ్మరాజయ్యగారు చినవైణు తుర్లమారకంపురి చెన్నకేశవస్వామికి దధ్యన్నము నివేదనమునకు రాబడి సుంకములలో కొంత భాగమిచ్చినట్లు ఈ శాసనము తెల్పుచున్నది. శాసనాదియందు శంఖ చక్రచంద్రసూర్యులు నామము గుర్తింపబడియున్నవి.

Fol.26(b)-27(a): **Inscription on a Cuddapah stone in the sanctuary of Narsimha Swamy which merely mentions perpetual homage paid by Raghupati Kamaraju.**

చినవెణుతుర్ల గ్రామానికి ఉత్తరం గుంటపైన కొన నరసింహస్వామి గర్భగుడిద్వారంలో కడపరాతిపైని శాసనం. ఆలయమందలిస్వామికి నిత్యసేవను రఘుపతిరాజు జరుపునట్లు శాసనము తెల్పుచున్నది. హెచ్చువివరములు కావరావు.

M.1916 మోపూరి (Mopuri)

Fol.27(a): **Inscription on a vertical stone near a ruined temple to the north-west of the village Gollala Uppalapadu. Dated in S.S.** 1448. This records the gift of the income of the **lands taken on contract** by Bodi Timmaya Deva **Maha Raju** from Tallapaka Vobula Nayanigaru to the deity Cennakesava Swamy. The lands are in Mpenu. **The date** of the inscription is false according to a note **by Brown.**

గొల్లల ఉప్పలపాడు గ్రామానికి వాయవ్యం గొల్లపల్లి పొలిమేరనందన జన్మమాసివద్ద శిథిలమైన దేవాలయంవద్ద నిలువరాతికి ఉన్న శాసనం శా.శ. **1448.** ప్లవ సం. ఆషాఢ శు.12న తాళ్లపాక ఓబిళ్నాయనగాని నుండి భూములను గుత్తకొని బోడితిమ్మయ దేవమహారాజులు మారకపురం చెన్నకేశవస్వామికి అమృతపళ్లకు అందాల రాబడిని ఉపయోగించినట్లు శాసనము తెల్పుచున్నది.

M.1917 గొల్లల ఉప్పలపాడు (Gollala Uppalapadu)

Fol.27(a)-(b): Stone inscription to the south of the above, dated S.S. 1448, records the gift of land to the deity Cennakesava by Narasa Raju, Kampa Raju and Tirumalayya, at the instance of Nandyala Timma

Raju. It also mentions about the contract of the village Gollala Uppalapadu taken by Nandyala Timma Raju A note says that this date is false.

పై శాసనానికి దక్షిణంలో ఉండే శాసనము శా.శ. 1448 క్రోధి సం. ఆషాఢ శు. 12 నంద్యా తిమ్మారాజు ఆజ్ఞ ప్రకారము మారకాపురంలోని చెన్నకేశవస్వామికి అమృతపళ్లకు చెల్లేటట్లు చేను దానము చేసిన విషయమిందుగలదు.

M.1918 పులివెందల నారణయ్యభట్లు (Pulivendala Naranayya Bhatlu)

Fol.27(b)-28(a): Inscription on a broken vertical stone infront of the temple Anjaneya Swamy to the east of the village Gollala Uppalapadu. Dated in 1555 A.D. This retales to the donation of land in the same village to Pulivendala Naranayya Bhatlu by Aliya Rama Raya Deva Maha Rajulu. The images of sun and moon are found at the begining.

పై గ్రామానికి తూర్పు ఆంజనేయస్వామి దేవాలయంయెదుట నిలువరాతి కున్న శాసనం. శా.శ. 1477 రాక్షసం. కార్తీక శు.12న సదా శివదేవరాయలు విజయనగరం పాలించుచుండగా అళియరామరాయదేవ మహారాజు పులివెందుల నరసింహభట్లు పుత్రులైన నారణయ్యంగారికి పొలము దానము చేసిన విషయమిందు గలదు శాసనాదియం సూర్యచం ద్రులు చిహ్నములు గలవు.

M.1919 చెన్నకేశవ పెరుమాళ్ళు (Cennakesava Perumallu)

Fol.28(a): Inscription to the south of the above, dated A.D. 1555, tells about the Inam of land granted to the four people who play the drums and clarionets in the festivals of the deity. The grant is made by Narappa Nayaningaru in the time of Sadasiva Raya. The images of sun, moon, Sankharm, Cakram and namam can be noticed at the begining.

పై శాసనానికి దక్షిణంగా ఉన్న శాసనము, శా.శ. 1477 రాక్షస సం. ఆషాఢ శు.11న సదాశివదేవరాయలు విజయనగరం పాలించుచుండగా గొల్లల ఉప్పలపాడు గ్రామంలోని చెన్నకేశవస్వామికి నాగస్వరం డోలు వాయించువారికి నారప్పనాయనావారు చేసిన భూదాన విషయమిందు గలదు. శాసనాదియందు శంఖచక్ర సూర్యచంద్రులు నామము గుర్తింపబడి యున్నవి.

Fol.28(b)-29(a): In injured inscription on the heap of dut outside Gollpalli kota, in Halekannada. The images of Candra, Surya and bingam are found at the begining. The word Vrsabham is written.

గొల్లపల్లి కోటకు వెలుపట పెంటలో దిగువపడివుండే రాతి శాసనం ఇది ఒక హళెకన్నడమందున్న శిథిల శాసనము. వివరములు తెలియరావు. శాసనాదిలో సూర్యచంద్రులు లింగము గుర్తింపబడినవి. వృషభం. అని వ్రాయబడియున్నది.

M.1920 మోసలి మోపూరు (Mosali Mopuru)

Fol.29(a): Inscription in the "Jammi Cenu" of the Village Uppalapadu. Donation of land granted to Kurmayya Timmayya by Linga Raju son Mandraju Gopayya in the year Srimukha. The images of Sankham, Cakram and Namam are found.

గ్రామానికి ఉత్తరం జమ్మిచేనులో దిగువ ఉండే రాతిశాసనం. శ్రీముఖ సం. శ్రావణ బ.10 గురువారము కూర్మయ్య తిమ్మయ్యకు మంద్రాజు గోపయ్య కొడుకు లింగరాజు భూదానము చేసినట్లు ఇందుగలదు. శంఖచక్రనామ చిహ్నములు శాసనాదిలో గలవు.

M.1921 మురపంది (Murapandi)

Fol.29(b): Inscription of a Vamana Pratima, found on vertical stone on the borders of Todiam and Murapandi to the east Ragitota. This Ragitota is to the east of Bhumasanipalle. Bhumasanipalle is to the east of Murapandi under this

the name Raghava Bharatula Gramamu. The images of sun and moon are found at the begining.

మురపంది గ్రామానికి తూర్పున భుమసానిపల్లెకు తూర్పు రాగి తోటలో థోడియా మురపంది పొలిమేరసందున నిలువరాతిలోనున్న శాసనం. శాసన విషయమిందేమియు కానరాదు. సూర్యచంద్రులు వామన ప్రతిమయు గుర్తింపబడినవి.

Fol.30(a): Inscription Koduru.

మౌజేకోడూరులోని శాసనములు.

M.1922 దబ్బుడపల్లె (Dabbudapalle)

Fol.30(a): This inscription is found near a well in Dabbudupalle peta of Koduru. After the well has fallen in the stone containing the inscription has been placed in the post house of Jillella Govinda Reddi. Dated in A.D. 1665. Records the grant of Inam to Jillella Ayyana who digged a well in the fields of Dabbudapalle. The grant is made by the kapu karanams of koduru. The images of Surya, Chandra and the name of Sri hari are found at the begining.

కోడూరు గ్రామంమజరా దబ్బుడపల్లె పేటలో బావివద్ద ఉన్న శాసనము శా.శ. 1587 విశ్వా వసునం. చైత్ర శు 13న కోడూరి కాపుకరణాలు జిల్లెడ్ల అయ్యన్నకు యిచ్చిన శిలాశాసనం. జిల్లెడ్ల అయ్యన్న వారి పొలాలలో బావి త్రవ్వించినందున వారు అతని ఇనాముగా ఇచ్చిన భూమి విషయము ఈ శాసనములు చెప్పబడియున్నది. శాసనాదిలో చంద్ర సూర్యులు గుర్తింపబడియున్నారు.

M.1923 పెన్నబడి - కోడూరు (Pennabadi - Koduru)

Fol.30(a)-(b): This inscription is found at the temple of Cennakesava Swamy in Koduru, on a vertical stone. Dated in

A.D. 1544. Records Exemption from taxes on barbars and others in the villages Pennabadi and Koduru by Alia Rama Ranju in the time Sadasiva Deva Raya. The figures of sun, moon and Namam are found at the begining.

కోడూరు గ్రామం చెన్నకేశవస్వామి దేవాలయం యెదుట నిలువరాళ్లపైన సాలుగా వుండే శాసనాలు. శా.శ. 1466 క్రోధి సం. కార్తీక 12న సదాశివ దేవరాయలు విజయనగరం పాలించునప్పుడు అళియరామ రాజుదేవమహారాజు రాయలరాజ్యంలోను పెన్నబడి కోడూరు మున్నగు గ్రామాల మంగలిపన్ను దొమ్మరి పన్ను మున్నగునవి సర్వమాన్యం చేసియుండు విషయ మీ శాసనము తెల్పుచున్నది. శాసనాదిలో సూర్యుడు చంద్రుడు చిహ్నములుగలవు.

M.1924 కోడూరు (Koduru)

Fol.30(b)-31(a): Inscription to the south of the above, dated A.D. 1557, issued Kesava Nayanimvaru son of Timma Nayadu (Enugula) in the time of Sadasiva Deva Raya of Vijayanagaramu, records the gift of land to the deity Cennakesava by Malapati Timmayya. An account of other donations is also given. The figures of Sankha Cakra Surya Candra and Namam are found at the begining. Enugula Timma Nayadu is Trustee of Tirumala Rajayya.

పై శాసనానికి దక్షిణంలో ఉండే మరొక శాసనము. శా.శ. 1478 పింగళ సం. మార్గశిర బ. 11న సదాశివ దేవరాయలు విజయనగరం పాలించునపుడు ఏనుగుల తిమ్మానాయని కుమారుడు కేశవ నాయనివారు వేయించిన శారసనమిది. ఇందు మాలెపోటి తిమ్మయ్య పెంచుకలదిన్నె పొలిమేరలో కొంత పొలమును చెన్నకేశవస్వామికి లక్ష్మీదేవికి దానముచేసి నట్లు ఈ శాసనము తెల్పుచున్నది. ఇంకను పన్నుల నుండి కొంత ఆదాయము దానముచేసినట్లును ఇందు గలదు. శాసనము మొదట సూర్యచంద్రశంఖ చక్రనామములు గుర్తింపబడియున్నవి.

Fol.31(a)-(b): Another inscription, dated A.D. 1548, records the gift of the income from taxes on Dommaras to the deity Koduru Cennakesava Swamy for lamps and Prasadamu. The grant is made by Singi Reddi brother of Tirumadappayya, Peddima Raju, Veera Bomma Nayadu and Jana Singanna in the time of Sadasiva Deva Raya of Vijayanagaramu. The images of Sankha, Cakra, sun, moon and Namam are found at the begining.

పై శాసనానికి దక్షిణమందలి శాసనము. శా.శ. 1470. కీలక సం. భాద్రపద శు. 14న సదాశివ దేవరాయలు విద్యా నగరం పాలించుచున్న ప్పుడు కోడూరిలో వెలసిన చెన్న కేశవస్వామికి దీపారాధనం అమృతపళ్ళు కైంకర్యానికి దొమ్మరివారి నుండి రాగల పన్ను దొమ్మరి సింగరిరెడ్డి కొడుకులు యద్దయ్య పెద్దిరాజు వీరబొమ్మడు సింగన్న అనే తిప్పరాజు మొదలైనవారు దానము చేసినట్లు ఈ శాసనం తెల్పుచున్నది. శంఖచక్ర చంద్ర సూర్యనామ చిహ్నలు పై శాసనమునకు మొదట గుర్తింపబడియు న్నవి.

Fol.31(b)-32(a): An injured inscription near the above, dated 1550 A.D., which merely mentions the name of the ruling prince Sri Virapratapa Sadasiva Deva Maha Rayalu of Vijayanagaramu. Other details are not known because the stone is used as one of the stones of the Dvaram of a temple.

పై శాసనపు రాతివద్దనె మరొకరాయి ఉండగా దానిని దేవుని ఆలయద్వారం అడుగున వేసినందున అందలి అక్షరాలు శిథిలమైపోయినవి. శా.శ. 1473 సాధారణ సం. (శ్రావణ) శు.15న విద్యానగరమును సదాశివ దేవరాయలు పాలించుకాలమున వేయించిన శాసనమిది అని మాత్రము తెలియవచ్చుచు న్నది. తదితర విషయములు కానరావు.

Fol.32(a): Inscription on the ground stone of a field near Bala Cenna tank to the north of the above village. It merely tells about a gift of land to koduru Cennakesava Samy by Malapati Timma Raju. The images of Sankham, Cakram, Surya and Candra are found at the begining.

కోడూరు గ్రామానికి ఉత్తరం బాలచెన్నకుంట చేనిలో దిగువ రాతికి ఉండే శాసనం. కోడూరు గ్రామంలో వెలసిన చెన్నకేశవస్వామికి మాలెపాటి తిమ్మరాజు దానము చేసిన స్థలమని మాత్రం ఇందుగలదు. తదితర వివరములు కానరావు. శాసనాదిలో సూర్యచంద్ర శంఖచక్ర నామములు గుర్తింపబడియున్నవి.

Fol.32(b): Blank

M.1925 సంకెపల్లె (Sankepalle)

Fol.33(a): An inscription on the borders of Sankepalle and Nagamala Dinne records the details of the border of Sankepalle alias Sri Ranga Raya Samudra Agraharamu which is a Srotriam granted Edutla Tirumala Bhatlu. The figures of Vamana, Candra and Surya can be notices.

సంకెపల్లె నాగమళ్లదిన్నె గ్రామాల సరిహద్దులో ఉండే శాసనం. యెదుట్ల తిరుమల భట్టుకు శ్రోత్రియమైన సంకెపల్లెకు ప్రతినామమైన శ్రీరంగరాయ సముద్ర అగ్రహారముయొక్క పొలిమేరను ఈ శాసనము గుర్తించుచున్నది. శాసనాదిలో సూర్యచంద్రులు వామన ప్రతిమయుగలవు.

Fol.33(b): Another inscription on a vertical stone infront of the temple of Anjaneya Swamy in the same village above mentioned. Dated in A.D. 1544. Records the gift of four looms to the deity Janardana by Varada Rajula Cina Vengalayya Deva Maha Rajulu a Maha Mandateswara in the time of Sri Sadasiva Deva Maha Raya of Vijayanagar. Embelems of sun and moon at the beginning.

సంకపల్లె గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం యెదుట నిలువరాతి కున్న శాసనం. శా.శ. 1466 క్రోధి సం. కార్తిక శు.15న శ్రీ సదాశివ దేవరాయలు విద్యానగరం పాలించుచుండగా వరదరాజుల చినవెంగళయ్య దేవమహారాజులు పై గ్రామంలోని జనార్ధన దేవునికి 4 మగ్గములు దానము చేసిన విషయమిందుదు గలదు. శాసనాదిలో సూర్యచంద్ర చిహ్నములు కన్పట్టుచున్నవి.

M.1926 నాగమల్ల దిన్నె (Nagamalla Dinne)

Fol.33(b): Inscription on a Garudà Pillar in the fields of the village near the river Penna to the east of village Nagamalla Dinne. This says about the errection of the Garuda Pillar by Setu Ranga Dasari desciple of Bukkapattanam. Venkata Caryulu Emblems of Namam, Sankham Cakram are at the beginning.

మౌజే నాగమల్లదిన్నె గ్రామానికి తూర్పు పెన్నయేటిగడ్డ పాత గ్రామనత్తం చేనులో నిలువ గరుడస్తంభంపై ఉన్న శాసనం. ఆ గరుడ స్తంభమును బుక్కపట్నం వెంకటాచార్యుల శిష్యుడు చాతూరంగదాసరి యెత్తించినట్లు శాసనము తెల్పుచున్నది. శాసనాదిలో శంఖచక్ర నామములు గుర్తింపబడినవి.

Fol.33(b)-34(a): Inscription at Sugumancipalle. Inscription on a vertical stone near the Garuda Pillar infront of the temple Cennakesava.

Inscription deals with Inams of Karanams, shares in free gift and other donations granted by Cina Timmaya Deva Maha Rajulu son of Rama Raju and the grandson of Araviti Bukka Raju in the time of Sadasiva Deva Maha Raya. The inscription is issued to the Karanams of Sugumancipalle in the year A.D. 1548. Emblems of Surya Candra Sankha Cakra namams are at the beginning.

మౌజేసుకు మంచిపల్లెలో చెన్నకేశవస్వామి యెదుటనున్న గరుడ స్తంభంవద్దనున్న నిలువరాతిపైనున్న శాసనం. శా.శ. 1470 కీలక సం. మాఘ శు.7న విద్యానగరమును సదాశివ దేవరాయలు పాలించుచుండగా

ఆరవీటి బుక్కరాజుగారి ప్రపేత్రులు, రామరాజుగారి పౌత్రులు, తిమ్మరాజు గారి పుత్రులు అయిన చినతిమ్మయ దేవమహారాజుగారు సుకుమంచిపల్లె గ్రామకరణాలకు కరణీకం, వృత్తి, వరిమళ్లు సర్వమాన్యం చేసిన విషయమిందు గలదు. శాసనాదిలో శంఖచక్ర చంద్రసూర్యనామములు గుర్తింపబడినవి.

M.1927 అవుకు సీమ (Avuku Sima)

Fol.34(a)-(b): Inscription of Rama Raju Tirumal Rajuyya Deva Maha Rajulu found on a vertical stone to the south of the above inscription in the same temple. Dated in A.D. 1559. The grant records the exemption of taxes on barbars and others in Avuku sima in free gift. Ruling prince is Sadasiva Deva Raya. Emblems of Sankha Cakra, Candra, Surya and Namams are at the beginning.

పై శాసనానికి దక్షిణం నిలువరాతికున్న శాసనం. శా.శ.1486 రక్తాక్షి సం. జ్యేష్ఠ బ.1న సదాశివదేవరాయలు విజయనగరాన్ని పాలించుచుండగా రామరాజు తిరుమల రాజయ్య దేవమహారాజులుగారు అవుకు సీమలో మంగలివోజుకు మంగలిపన్నూ సర్వమాన్యం చేసిన విషయమిందుగలదు. శాసనాదిలో శంఖచక్ర చంద్రసూర్య నామములు గుర్తింపబడినవి.

M.1928 సుగుమంచిపల్లె-ప్రొద్దుటూరు (Sugumancipalle-Prodduturu)

Fol.34(b)-35(b): Inscription on a stone on the ground in the Prakaram of the temple to the east of the above. Dated in A.D. 1678. This deals with the grant of lands to those whose lands are utilized for getting water through a channel from Prodduturu to Sugumancipa-lle. The names of the donars are kondreddi Nagi Reddi. Venkata Reddi, Siddhavattam Venganna, Ellama Raju etc. A long account of state of affairs

that led to get water from Prodduturu to Sugumanci-palle is given. Scribe Ankalatturi Singari.

పై శాసనానికి తూర్పున ఆ దేవాలయంలోని ప్రాకారంలోనే దిగువరాతికున్న శాసనం. శా.శ. 1600 కాళయుక్తి సం. సుగుమంచిపల్లెలోని కార్తీకపు పంటలు నీరు లేక యెండిపోవుచుండగా అక్కడివారు ప్రొద్దుటూరి నుండి కాలువ త్రవ్వించి నీరు తెప్పించుకొనుటకు పై రెండు గ్రామాలకధికారియైన మా నూరివెంకన్న తీర్మానము ప్రకారం ప్రొద్దుటూరి నుండి నీరు తెప్పించుకొన్న వివరము ఆ నీరు పొలాల మీదుగ రావలసియుండుటచే ఆ పొలములు గలవారికి వేరు పొలములు వారి సీమలోనే యిచ్చినట్లు ఈ శాసనము తెల్పుచున్నది. ఆ పొలములు ఇచ్చిన వారి పేరులు కూడ ఇందు చెప్పబడియున్నవి. పై శాసనాన్ని మలచినవాడు అంకాబత్తునిగారి సింగరి.

Fol.35(b): A one-line inscription by the side of the above which tells about Manmatha Caitra Bahula 10th.

పై శాసనానికి ప్రక్కన ఒక బంతి మాత్రమే గలదు. అందు ''మన్మధ సం. చైత్ర బ.10 శ్రీ మన్మహానాయంకాచార్యులైన పెదపోతు'' అని గలదు.

M.1929 సుగుమంచి పారుపత్యము (Sugumancipalle Parupatyamu)

Fol.35(b)-36(a): Inscription on a stone on the ground in the kota of the village, dated A.D. 1716, records the quoul granted to kaddapah Cina Erroya Narayana to construct a new peta for weavers. The quoul is granted by the karanams who hold the office of managers of the village Sugumancipalle.

పై గ్రామం కోటవాకిట దిగువపడివుండే రాతిమీది శాసనం. శా.శ. 1638 దుర్ముఖి సం.భాద్రపద శు.10న సుగుమంచి పల్లెలో క్రొత్తగా సాలెవారిని నెలకొల్పి వారికి మగ్గములు ఇప్పించి సర్వమాన్యం చేయించిన విషయ మీ శాసనములో గలదు. ఆ సాలెవారి పేరులు మొదలగు వివరములిందుగలవు.

M.1930 రఘునాథపురాగ్రహారము (Raghunathapuragraharamu)

Fol.36(a): Inscription on a rock on the border Bondala Dinne near Sugumancipalle. Dated in A.D. 1567. Donation of the village Sugumancipalle alias Raghunathapuragraharam to Cennama Raju Timmappa by Sri Ranga Rajayya Deva Maha Raju son of Rama Raju Tirumala Rajayya Deva Maha Raju in memory of his brother Raghunatha Raju. Emblems of son and moon and a man with an umbrella (Vamana) are at the beginning.

బొందలిదిన్నె పొలిమేర సందున పుట్టబండమీది శాసనము. శా.శ. 1489 ప్రభవ సం. ఆషాఢ శు.11న రామరాజు తిరుమలరాజయ్య దేవమహారాజుల కుమారుడు శ్రీరంగరాజయ్య దేవమహారాజుగారు తమ అన్నగారైన రఘునాథరాజులుగారికి పుణ్యంగా రఘునాథపురాగ్రహారమను వేరు పేరుగల సుకుమంచిపల్లెను చెన్నమరాజు తమ్మప్పగారికి అహోబలేశ్వరుని సన్నిధిని దానం చేసినట్లులీ శాసనం తెల్పుచున్నది. శాసనాదిలో సూర్యచంద్రులు వామన ప్రతిమయు గుర్తింపబడియున్నవి.

M.1931 బెణకకవి (Benaka Kavi)

Fol.36(a)-(b): An injured inscription in verses near the above rock. Dated in S.S. 1621. It merely speaks about a poet by name Benaka kavi the son of Bhimaya Mantri and Sankaramba. Text of the last verse is given below in Telugu.

పై శాసనమునకు సమీపాన పుట్టబండపైనున్న తెలుగు పద్యాల శాసనము. శా.శ.1621 ప్రమాది సంవత్సర మీ శాసనము వేయబడినట్లు తెలియుచున్నది. ఇందు రెండు పద్యములు మాత్రమున్నవి. మొదటి పద్యములో బెణకకవి శంకరాంబ భీమయ్య మంత్రుల పుత్రుడని తెలియుచున్నది. రెండవపద్యమిది.

రాగగిరిమతెరిగి రహిమీరపదములు

బాడనేర్తుద్విపదపద్య ఫణితి
తెలిసిన చదవనేర్తు ధీమంతులౌనన
పెర్మిభీమయార్యు బెణకకవిని.

M.1932 గండికోట (Gandikota)

Fol.36(b): Inscription near the above rock, dated A.D. 1650, records the list of rulers of Gandikota right from Pemmasari Cina Tiruma Nayadu to Delhi Sultan. The name of the sultan of Delhi is not given. In the time of Cinna Timma Nayadu Navabs from Golukonda siezed Gandikota.

పై శాసనమువద్దనే రెండో పుట్టబండకు ఉండే శాసనము. శా.శ. 1571 వికృతి సం.వరకు గండికోటను పెమ్మాసాని చిన తిమ్మానాయుడు యేలుచుండగా గోలుకొండనుంచి వచ్చిన నవాబులు గండికోటను వశం చేసుకొనని వివరం తరువాతి వారెవరెవరు వశం చేసుకొన్నారో ఆ విషయం ఈ శాసనమందు గలదు.

M.1933 ఎఱ్ఱగుడి (Erragudi)

Fol.37(a)-(b): Inscription on a vertical stone in front of the temple of Anjaneya Swamy in the village Erragudi. Dated in A.D. 1548. Records the grant annual income from Erragudi which was taken as contract by Narayana Deva Maha Raju son of Narasingayya Deva Maha Raju in the time Sadasiva Deva. The income is donated to Ahobatesa in free gift for all kinds of festivals. Emblems of a pillar, Namam, Sankham, Cakramu, sun and moon are in the beginning.

మొజే ఎఱ్ఱగుడి గ్రామాన ఉండే శాసనం. ఈ గ్రామానికి దక్షిణం ఆంజనేయదేవాలయం యెదుట నిలువరాతికున్న శాసనం. శా.శ. 1470 కలకసం. వైశాఖ శు.2న సదాశివ దేవరాయలు విజయనగరం పాలించుచుం డగా నంద్యాల నరసింగయ్య దేవరాయల కుమారుడు నారాయణదేవరాయలు

ఎఱ్ఱగుడి గ్రామమును గుత్తకు తీసుకొని అందలి సంవత్సరపు రాబడిని అహోబలేశ్వరునికి ఉత్సవాలు తిరునాళ్లు జరిపించినట్లు ఈ శాసనము తెలియచేయుచున్నది. ఎఱ్ఱగుడి గ్రామపు సరిహద్దులు ఇందు తేల్పబడియు న్నవి. శాసనాదిలో సూర్యచంద్రులు స్తంభము దానిలో చక్రము నామము గుర్తింపబడియున్నవి.

M.1934 గురజాల అప్పళరెడ్డి (Gurajala Appal Reddi)

Fol.37(b): Inscription on a ground stone near kapila Vagu Bavi (A water lift consisting of a large leathern bucket which is raised and lowered by a rope passing over a wheel and drawn by bullocks) to the north east of the village Erragudi Dated in S.S. Prabha Samvatsara Kartika Bahula 10th land granted to Gurajala Appala Reddi and Venkatayya by Actyuta Deva Maha Raju towards compensation for the death of Appala Reddi who was dead while going to bring cattle.

పై గ్రామానికి ఈశాన్యం కపిలవాగు బావివద్ద దిగువరాతికున్న శాసనం. ప్రభవ సం.కార్తిక బ.10న జంబులదిన్నె అచ్చుతదేవరాజులు గురుజాల అప్పళరెడ్డి యఱ్ఱగుడి పశువులకైపోయి చనిపోగా అతని కుమారుడు వెంకటరెడ్డికి ప్రతిఫలముగా ఇచ్చిన భూదాన విషయమిందు గలదు. చేనుమాన్యముగా ఇచ్చినట్లు తెలపబడినది.

M.1935 చామలూరు (Camaluru)

Fol.37(b)-38(b): Inscriptions in Halekanna letters found on the vertical stone on the borders of Camaluru and Erragudi. The inscriptions run in 11 lines.

పై గ్రామానికి ఉత్తరం గ్రామం పొలిమేరలోఉన్న చామలూరు పొలిమేరసం దున నిలరాతికున్న శాసనములు. ఇందు 11 బంతులు హళెకన్నడలో వ్రాయబడియున్నవి.

Fol.39(a): A note says: "90 copies of inscription of some of the villages in jambulamadugu Taluq.

జంబులమడుగు తాలూకాలోని కొన్ని గ్రామాల శాసనములయొక్క నకళ్లు మొత్తం 90 శాసనములు.

Fol.39(b): Blank

M.1936

Fol.40(a)-(b): "Inscription in Devagudi of Jambulamadugu"

జంబులమడుగు తాలూకాలోని దేవగుడిలోని శిలాశాసనములు.

Inscription in Halekannada on a stone near the Sanctuary of a temple of Jambulamadugu. Dated in S.S. 951 or 1071. Words are missing here and there. The inscription is characterised by some human drawings of three horse-men and a foot-man in encounter. They are inscribed on the same stone of the above Halekanna inscription.

పై గ్రామంలోని గర్భగుడి యెదుట గుజ్జము ప్రతిమలున్న శాసనం. ఇదియొక శిథిలమైన హళెకన్నడశాసనము. అందుకాలము శుక్ల సం. జ్యేష్ఠ అమావాస్య అని కలదు. శాసనముక్రింద గుజ్జము నెక్కియుండు ముగ్గరు రౌతులు నేలపైనున్న యొకరౌతు బల్లెములనుచేత కలిగవారు చిత్రింపబడి యున్నారు. ఇందలి విషయము తెలియరాదు. భీమరసు ఇందు పేర్కొనబడియున్నాడు.

Fol.40(b)-41(a): An injured inscription to the north of above in Halekonnada. The script is Telugu. Bhimarusu is mentioned in this inscription as well as the above. This inscription is also characterized by some human drawings of a horse-man and foot-man in encounter.

పై శాసనమునకు ఉత్తరమందలి శాసనము.

ఇది ఒక అత్యంత శిథిలమైన హళెకన్నడ శాసనము. ఇందు భీమరసు పేర్కొనబడియున్నాడు. శాసనము క్రింద గుజ్జమునెక్కిన రౌతు నేలపైనొక వీరుడు చిత్రింపబడియున్నారు.

M.1937 బుక్క భూపాలుడు (Bukka Bhupala)

Fol.41(b)-42(a): Inscription inside the Prakaramu to the south of the above temple. Dated in S.S. 1331. Records the praise of Bukka Raja son of Hariappa Raju. They had flourished at the grace of the deity Talikantiswari. The images of a Sulam, surya, Candra and Damrukamu are at the beginning.

The inscription is in Sanskrit and the script is Telugu.

పై దేవాలయానిక వెలుపల దక్షిణంవైపున ఉన్న శాసనం. తలి కంటేవ్వరి భక్తుడు హర్యపరాజుగారి పుత్రుడు అగుబుక్క భూపాలకు స్తుతిపరములైన సంస్కృత శ్లోకములందుగలవు. దీనిని వ్రాసినవారు వారి కాలము ఇందు కానరావు. శాసనాదిలో సూర్యచంద్రుల త్రిశూలము డమరుకము గుర్తింపబడినవి. శాసనమందలి లిపి తెలుగులోనున్నది.

M.1938 తలకంటిదేవి (Talakanti Devi)

Fol.42(b)-43(a): Inscription in front of the Mantapamu, dated 1406 A.D. relates to grant of half of the land in Danavulapadu fields to the deity Talakanti Devi by ViraPratapa Deva Rayalu son of Harihara Raya of Vijayanagaram. The images of a Tristulam, Candra, Surya and Damarukam are at the beginning.

పై దేవాలయ మంటపం యెదుటవున్న శాసనం. శ.శ.1328 వ్యయం. మార్గశిర శు.15 గురువారం విజయనగరాధీశుడైన హరిహరాయని కుమారుడగు ప్రతాపదేవమహారాయులు తలికంటిదేనికి దానవుల పాటి పొలంలో సగము భాగము దానము చేసిన విషయము నీ శాసనము చాటుచున్నది. శాసనాదిలో చంద్రసూర్యులు త్రిశూలము డమరుకము గుర్తింపబడినవి.

M.1939 తళకంటిదేవి పూజారి (Priest of the temple Talakanti Devi)

Fol.43(a)-(b): Inscription on the southern side of a pillar to the south west of Rangamantapamu. Dated in A.D. 1298. This is about selling of shares of the priest bairavajiyyala Nagajiyya. A full detailed account of this is given.

రంగమంటపములో నైరుతి భాగమున స్తంభానికి దక్షిణభాగమందున్న శాసనం. శ.శ. 1220. విళంబి సం. కార్తీక బ.7 సోమవారం తలకంటిదేవి పూజారి బయిరజియ్యల నాగజియ్య వృత్తి విషయమై తోడివారలతో సరిపడక తన వృత్తి నమ్ముకొన్నట్లు పై శాసనము తెల్పుచున్నది. ఆ వివరములు అందలి సాక్షులు ఇందు పేర్కొనబడిరి.

M.1940 నల్లతల్ల జియ్యలు (Nallatalla Jiyyala)

Fol.43(b)-44(b): Inscription on the eastern side of the above pillar, dated A.D. 1280, records something about the shares of the priests of the temple Talakanteswari. This a written promise issued by Nallatallajiyyalu. Other particulars are not known as the language is not clear.

పై స్తంభానికి తూర్పు ఉండే శాసనము. శా.శ. 1202 విక్రమ సం. అధిక శ్రావణ శు.15 సోమవారమున నల్లతల్ల జియ్యరు వ్రాసియిచ్చిన బాసపత్రము ఇందు కొమరుసీమలోని దేవిని పూజింపగల వానికి చెందవలసిన వృత్తిమాన్యపు భూామి విషయము ప్రస్తాపింపబడినది. భాష తప్పులతో కూడియుండటచే పెక్కు వివరములు తెలియరావు.

Fol.44(a)-(b): Another inscription on the northern side of the above pillar, dated 1298 A.D, records the selling of half of the share of priest-hood by Nalata Jiyyaru priest of Talakanti Devi.

పై స్తంభానికి ఉత్తరం తట్టు శాసనము. శా.శ. 1220. విళంబి సంవత్సర కార్తీక బ.1 సోమవారం తలకంటి దేవి పూజారి నల్లతల్ల జియ్యలు జయమన్మథ సంవత్సరాలలో కరవులు తన వృత్తిలో సగము అమ్ముకొన్న విషయ మీ శాసనము తెల్పుచున్నది.

Fol.44(b)-45(a): Another inscription, dated A.D. 1351, relates to the priests of Talakanti Devi. Incomplete. This is issued to Erra Deva Jiyyalu's sons Tala Jiyyaluandkama Jiyyalu by Polajiyyalu. Other details not known.

పై స్తంభానికి ఉత్తరం స్తంభంపైన ఉత్తరం తట్టు శాసనము. శా.శ. 1273 పింగళ సం. ఆషాఢ బ.11 గురువారం. ఎఱ్ఱదేవ జియ్యలకొడుకులైన తళజియ్యలకు కామజియ్యలకు పోలజియ్యలు ఇచ్చిన శాసనము. ఇది అసంపూర్ణమగుటచే ఇచ్చిన వివరములు తెలియరావు. తలకంటిదేవి పూజారుల వృత్తి సంబంధమైన వివరములైయుండవచ్చును.

Fol.45(a): A ruined inscription in which the name of Sangaya Balani appears. He seemed to grant some Vritti. Others details not known.

పై స్తంభానికి తూర్పు తట్టున శిథిలమైయున్న శాసనం సంగయబళ అనునతడు వృత్తిని యిచ్చిన శాసనం ఇది. ఇంతకంటె వివరములు కానరావు.

Fol.45(a)-46(b): Another inscription on a pillar, dated S.S. 1336, tells about the appointment of priests of the temple Talakantesa and the Inams granted to them. There is a copy of this inscription on copper-plate. The scribe of this seems to be karanam Bayyanna son of Karanam Bhima Raju Narahari. The list of witnesses is given. This inscription is injured.

పై శాసనానికి తూర్పు స్తంభంపైన దక్షిణంతట్టు శాసనం. శా.శ. 1336 భావ సం. కార్తీక బ 12 ॥ తలకంటిదేవి ఆలయమునకు అధిపతులు ఆ దేవికి పూజారులను వారి వృత్తిమాన్యములను నిర్ణయించిన వివరమీ

శిథిల శాసనము తెల్పుచున్నది. దీనిని వ్రాసినవాడు కరణం భీమరాజు నరహరిరాజు కొడుకు బయ్యన్న. ఈ శాసనము రాగిరేకుపై వ్రాసినట్లును తెలియవచ్చుచున్నది.

Fol.46(a)-(b): Another inscription on a pillar, dated A.D. 1384, issued by Gauramma, Komma Raju Bhimaswara and Vijayananuja brother of Bayyanna to Beda Bairava Jiyyalu. Gift of land and vritti recorded. Details of vrittis are given.

పై రాతికి ఉత్తరం తట్టు శాసనం. శా.శ. 1316 భావ సం. కార్తీక బ. 12న గౌరమ్మ కొమ్మరాజు భీమన్న బయ్యన తమ్ముడు విజయనానుజయీ ముగ్గురు పెద భైరవతియ్యలు మొదలగువారికిచ్చిన వృత్తి విషయము భూముల విషయము ఇందు గలదు.

Fol.46(b)-47(a): Inscription, dated Sadharana Samvatsara Margasira Suddha 7th, speakes about the grant of priesthood of Marajiyya, Cennajiyya Palajiyya, Nallatalu Bacaji yya and Erratala Jiyya to their sons. Details of the vritti are given. The signature of Sangabatlu is at the end.

పై రాతికి ఉత్తరం తట్టు శాసనము. సాధారణ సం. మార్గశిర శు. 7 గురువారమున మారజియ్యలు చెన్న జియ్యలు పాలజియ్యలు నల్లతళుమాచజియ్యలు యఱ్ఱతళుజియ్యలు తమపాలి దేవి గుడివృత్తులను తమ కొడుకులకు పంచిన వివరమిందు గలదు.

Fol.47(a): Inscription issued by the trustees to Polamma, Vbayana and Vijayana. Grant of Priest hood of the temple Talakanti Devi to the people above mentioned. Account of lands given to them as Inams is also given. The names of the witnesses are also found at the end.

పై శాసనానికి దక్షిణవైపు స్తంభానికి ఉత్తరంవైపు తట్టు శాసనం. నందనం సం.మాఘ బ.8 న తలకంటి దేవాలయము అధికారులు పోలమ్మ ఉబయన విజయనలకు నిర్ణయించిన పూజారి వృత్తి మాన్యముల వివరము ఇందు తెల్పబడినవి. ఇందు సాక్షుల నామములను గలవు.

Fol.47(b): Injured inscription on a pillar near the wall of the Mantapamu. Dated in S.S. 1273. This mentions the name Nalatalajiyyalu and the date. But the date is false according to Brown. Vijayana sold his two-days priest hood to Nalatalajiyya for 40 Tankas.

మంటపములో ఉత్తరం గోడదగ్గరి శాసనం. శా.శ.1273 కాళయుక్తి సం. కార్తీక శు.13 గు. విజయన తనపాలిటి రెండు దినాల పూజావృత్తిని నలతళజియ్యకు 40 టంకములకమ్మి కొన్న విషయమిందుగలదు.

Fol.48(a)-(b): Inscription to the north of the temple of Talakanti Devi, dated 1309 A.D, records the gift of two Rukas a month for the eternal lamp of the deity Talakariti Devi by Bayyana Cinnayya son of Hariap Raju in the time of Sahini Somaya ruling at Gandikota. The images of Trisulam, Candra and Surya are at the beginning.

పై దేవాలయానిక ఉత్తరంవైపు శాసనం. శా.శ.1231 సౌమ్య సం. ఫాల్గుణ శు. 7 గురువారం సాహిణి సోమయ గండికోటను పాలించుచుండగా, నాగరాజు మల్లయ తమ్ముడు హరియపరాజు కొడుకు బయ్యనచిన్నయ మార్గసుంకము రాబడిలో నెలకు రెండు రూకలు తలకంటిదేవి దీపారాధనకు ఇచ్చినట్లు శాసనము తెలుపుచున్నది. శాసనాదిలో చంద్రసూర్యులు త్రిశూలము గుర్తింపబడినవి.

Fol.48(b)-49(a): Inscription to the west of the above, dated A.D. 1516, deals with the Inams granted for constructing to a prakasam Pulitalapa Reddi's son obulu Reddi, Cilla Reddi's sons Tati Reddi and Bairapi Reddi by the trustees of Talukanti Devi Temple. The images of sun, moon, Trisulam and Damarukam are transcribed in the beginning.

పై దానికి పశ్చిమమందలి శాసనము. శా.శ. 1437 ధాతు సం. కార్తిక శు.15న తలకంటేశ్వరి ఆలయాధికారులు పులితళపరెడ్డి కొడుకు ఓబిళరెడ్డికి

విల్లారెడ్డి కొడుకులు తాతిరెడ్డి బైరవరెడ్డి అను ముగ్గురికి ప్రాకారం కట్టినందులకు ఇచ్చిన భూదాన వివరమిందుగలదు. శాసనాదిలో చంద్రసూర్యుడు త్రిశూలడమరుకములు గుర్తింపబడినవి.

Fol.49(a)-(b): Inscription to the east of above, dated A.D. 1518, records the grant of Inams for constructing well, dinning hall, a porch, Bharasavami Temple etc. The grant is made by the trustees of the temple Talakanti Devi to the six people namely Basavanamallu, Naganna etc. The names of witness are found in the end The emblems of Trisulam, Damarukamu, Sruga and Candra are at the beginning.

పై శాసనానికి తూర్పున ఉండే శాసనం. శా.శ. 1440 బహుధాన్య సం. వైశాఖ బ.5న తలకంటేశ్వరి దేవాలయం అధికారులు బసవనమల్లు నాగన్న మొదలగు ఆర్గురుపై దేవాలయమున వంటసాల పందిరి, మిద్దె, గడిగె? బావి, భైరవుని గుడికట్టినందులకు వారలకు సుకుమంచిపల్లె పొలిమేరలో భూమిని దానము చేసిన విషయమిందు గలదు. అందుకు సాక్షులు, దేవాలయాధికారులు గ్రామకరణము వారి వ్రాలు గలవు. శాసనాదిలో సూర్యచంద్రులు త్రిశూలడమరుకములు గుర్తింపబడియున్నవి.

M.1941 పెదదండ్లూరు – చినదండ్లూరు (Peda Dandluru - Cinadandluru)

Fol.49(b)-50(b): Inscription on a broken stone to the south of the temple of Talakanti Devi. Dated in A.D. 1532. Gift of land in Peda Dandluru and Cina Dandluru to the deity Talakanti Devi by Tilangayamgaru son of Timma Nayanigaru in the time of Acyuta Deva Raya of vijayanagaram. The images of Surya, Candra, Trisula and Damarukam are found in the beginning.

పై దేవాలయానికి దక్షిణంవైపు పగిలి నేలపడియున్న శాసనం. శా.శ.1455, నందున సం.పుష్య శు.12న తలకంటేశ్వరికి పెదదండ్లూరు చినదండ్లూరులో కొంత భూమిని తిమ్మా నాయని కుమారుడు తిలంగయంగారు దానము చేసినట్లు ఈ శాసనము తెలియజేయుచున్నది. ఈ శాసనాదిలో చంద్రసూర్యులు త్రిశూల డమరుకములు గుర్తింపబడినది.

M.1942 గూగుట్లపల్లె (Tugutla Palle)

Fol.50(b): Inscription bried in the sands under a tree in Sunkesula. Dated in A.D. 1546. Records the gift of the village Tugutla Palle in Cennuri Sima to Kandala Appalacaryulu by knondraju Cina Timmaya Deva Maha Rajulu in the time of Sadasiva Deva Maha Rayalu of Vijayanagaram. The images of Sankham, Cakram, Surya, Candra and Namam are at the beginning.

సుంకేసుల గ్రామంలోని దేవాలయం యెదుట చెట్టుక్రింద యిసుకలో పూడియున్న శాసనం. శా.శ. 1468 పరాభవ నిజ ఆషాఢ బ 11న విద్యానగరమును సదాశివదేవరాయలు పాలించుచుండగా కొండ్రాజు చినతిమ్మయ దేవమహారాజులు కందాళ అప్పళాచార్యులు వారికి చెన్నూరు సీమలోని తూగుట్లపల్లె గ్రామమును దానము చేసిన విషయ మీ శాసనము తెల్పుచున్నది. శాసనాదిలో చంద్రసూర్యులు శంఖచక్రములు నామము గుర్తింపబడినవి.

M.1943 దేవిగుడి - సుగుమంచిపల్లె (Devigudi - Sugumancipalle)

Fol.51(a): Another inscription on a rock below the pinnacle of the temple Talakanti Devi. Dated in S.S. 1545. This deals with the grant of villages Devigudi and Sugumancipa-lle on condition that the donee shall supply the king with certain troops when required.

The villages are given to Cadupurela Linga Reddi by pemma Sami Timma Nayada. This inscription also records the construction of a Mantapamu opposite to the Gopuramu of the same temple.

పై దేవాలయానికి గోపురం కప్పున అడుగుబండకు ఉన్న శాసనం. శా.శ.1545 రుధిలోద్గారి సం. కార్తీక శు.3న దేవిగుడి సుగుమంచెపల్లెలకు అధికారియైన పెమ్మసాని తిమ్మానాయడు తలకంటేశ్వరి దేవాలయ గోపురానికి ఎదుట మండపము కట్టించినట్లు ఈ శాసనము తెలుపుచున్నది.

M.1944 సుగుమంచిపల్లె (Sugumancipalle)

Fol.51(b)-52(a): An inscription in Halekannada letters and language which runs in 15 lines. This is found on a standing stone infront of the temple of Agastisvara to the east of the village Sugumancipalle. Incomplete one.

మవుజేసుగు మంచిపల్లెకు తూర్పు అగస్త్య దేవాలయం యెదుట నిలిపియున్న శాసనము. ఇది హళె కన్నడలిపిలోఉన్న 15 బంతుల శాసనము. కడపట కొన్ని అక్షరములు శిథిలమైనవి.

Fol.52(a): One line inscription to the east of the above in which the name of krisna Raja appears. The rest of the inscription is dilapidated.

పై రాతికి తూర్పుతట్టు వ్రాసివుండేది. ఇది అత్యంత శిథిలమైన శాసనం. ఇందు ''శ్రీకృష్ణరాజాధిపా'' అన్నంతవరకే కలదు.

Fol.52(a): Inscription in Pedadandluru.

మవుజే పెదదండ్లూరు గ్రామంలోని శిలాశాసనములు.

M.1945 కన్నెతీర్థము (Kanne Tirthamu)

Fol.52(a)-(b): A Halekannada inscription broken into two pieces found under a Mango tree opposite to Esvara temple near Kannetruthamu to the south west of village Pedadandluru.

పై గ్రామానికి నైరుతి భాగంలో కన్నెతీర్థంవద్ద ఈశ్వరుని దేవాలయం యెదుట మామిడిచెట్టుక్రింద పగిలియున్న రెండు తున్కలపైనున్న హళెకన్నడ శాసనము. ఇందు 5 బంతులు హళెకన్నడ లిపిలో ఉన్నవి.

Fol.52(b): A dilapidated inscription, dated A.D. 1294, found near the wavy-leafed fig tree to the south of the above village. The name of vira Mallikarjuna along with titles appears in this inscription.

పై గ్రామానికి దక్షిణం జువ్విమానుదగ్గరఉన్న శాసనం. ఇది ఒక శిథిలమైన శాసనము. ఇందు వీరమల్లి కార్జునుని పేరు అతని బిరుదములు వరకే గలదు. కాలము శా.శ.1216 జయ సం.పుష్య శు.15 గరువారం.

M.1946 గొండెల చెరువు (Gondela Ceruvu)

Fol.52(b)-53(a): Inscription on the wall to the south of the temple of Varada Rajaswamy recrods the reservation of Inams for the construction of a pinnacle. The year and the name of the donor not known.

